بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 6

సంచిక 06

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**11 ఫిబ్రవరి 2021, 28 జమాది ఉస్సాని 1442 హి.ఖ, 11 తబ్లీఘ్ 1400 హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

مَا یَفۡعَلُ اللّٰہُ بِعَذَابِکُمۡ اِنۡ شَکَرۡتُمۡ وَاٰمَنۡتُمۡ ؕ وَکَانَ اللّٰہُ شَاکِرًا عَلِیۡمًا

అనువాదం: మీరు విశ్వసించి, కృతజ్ఞతను ప్రదర్శించినచో అల్లాహ్ మిమ్ములను ఎలా శిక్షించును?. అల్లావ్ ఉత్తమ అభిమాని, సర్వజ్ఞుడు. (నిసా: 148).

**అల్లాహ్ తాలా నాకు నాలుగు రకాల నిదర్శనాలను ఇచ్చాడు అని నేను అనేక సందర్భాలలో తెలిపాను. ఆ విషయాన్ని నేను ఎంతో విశ్వాసంతో అనేక సార్లు లిఖిత పూర్వకముగా, ప్రచురణ పూర్వకముగా కూడ తెలియజేశాను. ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మరోవైపు క్రైస్తవులను చూసినచో నాకు ఇంకా ఎక్కువ ఆశ్చర్యం వేస్తుంది. హవారీలు (అనుచరులు) క్రైస్తవులుగా పరివర్తనం చెంది ఏ ప్రగతి సాధించారు. ఏసుక్రీస్తు కోశాధికారి అయినా యహూదా ఇస్కోరూతి అప్పుడప్పుడు వంచన చేసేవాడు, ముప్పై రూపాయలు తీసుకొని గురువునే పట్టించిన విషయం అందరికి తెలిసినదే. ఏసుక్రీస్తు సంచిలో రెండు వేలా రూపాయలు ఉండేవి. ఒకవైపు వారి పరిస్థితి ఇది. అందుకు భిన్నముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిస్థితిని చూసినచో హుజూర్ (స)మృతి చెందుటకు కొన్ని నిమిషాల ముందు ఇంట్లో ఏమి ఉన్నాయి? అని ప్రశ్నించారు. గౌరవనీయులైన ఆయిషా సిద్దీఖా రజియల్లాహు అన్హా ఒక దినార్ మాత్రమే ఉన్నదని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) ‘‘దేవుని సందేశహరులు దేవుని వైపు తిరిగి వెళ్ళు చున్నప్పుడు తమ ఇంట్లో విలువైన వాటిని వదిలిపెట్టి వెళ్ళడం సాధ్యపడునా? అని ప్రశ్నించి, ఆ తరువాత దానిని కూడ పంచిపెట్టండి” అని ఆదేశించారు.

అల్లాహ్ తాలా నాకు నాలుగు రకాల నిదర్శనాలను ఇచ్చాడు అని నేను అనేక సందర్భాలలో తెలిపాను. ఆ విషయాన్ని నేను ఎంతో విశ్వాసంతో అనేక సార్లు లిఖిత పూర్వకముగా, ప్రచురణ పూర్వకముగా కూడ తెలియ జేశాను.

మొదటి నిదర్శనం అరబి భాష:ముహమ్మద్ హుస్సేన్ (బటాల్వీ గారు) ఈ భవదీయుడికి ఒక్క అరబి వాక్యం కూడ రాదని వ్రాసినప్పటి నుండి నాకు ఈ నిదర్శనం లభించినది. వాస్తవముగా చూసినచో మాకు అరబి వస్తుందని మేము గతంలో ఎన్నడు కూడ పేర్కొనలేదు. అరబి భాష మరియు అరబి వ్యాకరణం చదువుకున్న వారికి అందులోని కష్టం తెలుస్తుంది. వాటి ప్రత్యేకతలను తెలుసుకొని గౌరవిస్తుంటారు. అల్లాహ్ తాలా ఏ విధముగా సహాయ సహకారములను అందిస్తున్నాడే అనే విషయాన్ని మౌల్వీ గారు (మౌల్వీ అబ్దుల్ కరీం గారిని గూర్చి) మొదటి నుండి చూస్తూనే వస్తున్నారు. సరైన పదం సరైన సమయంలో దొరకనప్పుడు చాలా ఇబ్బంది కల్గుతుంది. ఆ సమయంలో అల్లాహ్ తాలా ఆ పదాలను గూర్చి తెల్పుతాడు. ఒక క్రొత్త మరియు కృతిమ భాషను కనుక్కోవడం చాలా తేలిక. కాని సరైన భావజాలపు భాషను కనుక్కోవడం చాలా కష్టం. అంతేగాకా మేము ఆ పుస్తకాలకు అనేక బహుమానములను కేటాయినస్తా, వాటిని ప్రచురించాము. ఆపై మీరు ఎవరి సహాయం తీసుకోదలచినను తీసుకోండి, ఈ క్రమంలో అరబ్ పండితులను పిలిపించండి. అయినా కూడ వారు ఎట్టి పరిస్థితులలో ఆధిక్యతను సాధించలేరని అల్లాహ్ తాలా నాకు ఎంతో నమ్మకముగా తెలిపాడు. ఎందుకనగా ఈ నిదర్శనమును ఖుర్ఆన్ అద్భుతాల ప్రతిచాయలో నుండి నాకు అనుగ్రహించాడు.

**వాస్తవమే మనగా వ్యక్తిగతమైన, సమాజికపరమైన అభివృద్ధి కేవలం సత్కార్యములతో సాధ్యము కాదు. అది కేవలం సమయస్ఫూర్తితో చేయు పనులతోనే సాధ్యమవుతుంది.**

(గత సంచిక తరువాత) ముసల్మానులు ఈ వాస్తవాన్ని గ్రహించ లేకపోయారు. అందుకే ఇస్లాంకు విజ్ఞతపరమైన జిహాద్ ఆవశ్యకత అధికముగా ఉన్నప్పుడు ముస్లిం పండితులు ముస్లిం సమాజ ప్రగతికై తప్పకుండా ఆచరించవలసిన కార్యాచరణను వదిలి, ముసల్లాలను పర్చుకొని తస్బీహ్‌లు చేసుకుంటూ ఇంట్లోనే కూర్చున్నారు. ఆ సమయంలో వారు ముసల్మానుల ఆచరణాత్మక సమార్థ్యాన్ని పెంపొదించుటకు ప్రయత్నినస్తా, ముసల్మానుల గుణగణాలను చక్కదిద్ది, వారిని అత్యాధునిక వైజ్ఞానాన్ని నేర్చుకొమ్మని ప్రోత్సహించి, వారిని ఒకే కార్యాచరణనకు అనుగునముగా తీర్చిదిద్దినచో బాగుండేది. కాని వారు అలా చేయలేదు. ఫలితముగా వారి నమాజ్‌లు, ఉపవాస దీక్షలు ఇస్లాం మరియు ముసల్మానులను వినాశనం నుండి కాపాడలేక పోయాయి. అందుకు కారణం సమయస్ఫూర్తితో చేయు ఆచరణల వలనే విజయం ప్రాప్తిస్తుందని అల్లాహ్ తాలా వాగ్ధానం గలదు. మొత్తానికి వారి ఆచరణలు ధర్మ ప్రాతిపదిక నముగా ఉన్నప్పటికి సమయస్ఫూర్తి కనుగుణముగా లేకుండెను. అలా దేవుని చట్టాన్ని అతిక్రమించి నందుకు వారు మరియు ఇతర ముసల్మానులందరు నష్టాన్ని చవిచూశారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 3, పుట 27, ఖాదియాన్ 2010)

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వివిధ కథనములు:**

(1075) హజ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహు అనుహు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఆధ్యాయములను చదువి వినిపించేవారు, ఒకవేళ వాటిలో సజ్దా ఉన్నచో హుజూర్ (స) సజ్దా చేసేవారు, హుజూర్ (స) తో పాటు మేము కూడ సజ్దా చేసేవారము. ఫలితముగా మా నొసలును నేలపై వాల్చాడానికి మాకు చోటే దక్కేది కాదు.

(1076) హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: వారే స్వయముగా ఈ విధముగా తెలిపారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నజమ్ అధ్యాయమును పఠించాను, కాని హుజూర్ (స) ఆ సమయంలో సజ్దా చేయలేదు.

(1077) హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు జుమా రోజున మెంబర్‌పై నిలబడి అన్నహల్ అధ్యాయమును పఠించారు, ఆ తరుణంలో సజ్దాకు చెందిన సూక్తులు వచ్చినప్పుడు వారు రజి మెంబర్‌పై నుండి క్రింది దిగి సజ్దా చేశారు. ప్రజలు కూడ సజ్దా చేశారు. తదుపరి జుమా రోజున కూడ హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు మరల నహల్ అధ్యాయమునే పఠించారు. అలా వారు రజి సజ్దా సూక్తి వరకు చేరుకోని ఇలా అన్నారు: ప్రజలారా! మనం సజ్దా సూక్తులను పఠిస్తున్నాము, కావున సజ్దా చేసిన వారు మంచివారు, ఒకవేళ ఎవరైన సజ్దా చేయకున్నచో వారిపై ఎలాంటి పాపాము లేదు. ఆపై హజ్రత్ ఉమర్ రజి సజ్దా చేయలేదు. నాఫిఅ హజ్రత్ ఉమర్ రజిను ఆధారము చేసుకొని ఈ విషయాన్ని అధికముగా చెప్పారు. అనగా అల్లాహ్ తాలా సజ్దా తిలావత్‌ను మనపై విధి, గావించ బడలేదు. ఆం ఒకవేళ మనం కోరుకున్నచో. (సజ్దా చేసుకోవచ్చును).

(సహి బుఖారి, సంపుటి 2, కితాబుల్ సుజూదుల్ ఖుర్ఆన్, ప్రచురణ ఖాదియాన్ 2006).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

హుజూర్ గారు ఆలె ఇమ్రాన్ అధ్యాయము యొక్క 191వ సూక్తి నుండి 196 వ సూక్తి వరకు పఠించి, ఈ విధముగా తెలిపిరి. ఈ రోజు మీ ముందు నేను ప్రస్తావించే అంశం, నేను పఠించిన ఈ సూక్తులలో గలదు.

ఈ అంశం జమాఅత్‌తో ఎంతగా ముడిబడి యున్నదనగా, దానిని జీవన్మరణ పోరాటముగా చెప్పుకోవచ్చును. ఈ అంశంను నేను తెల్పినట్లుగా జమాఅత్ సభ్యులు అవగాహన చేసుకున్నచో దేవుని కృపానుసారం ప్రచారంలో మనకు చాలా మేలు కలుగును.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఏ కార్యమును సాధించినాడని మేము వారిని విశ్వసించాలని ప్రశ్నించేవారితో మేము తెల్పునది ఏమనగా కేవలం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారే అవతార పురుషులు, ప్రవక్తలు కారు. వారి అలైహిస్సలాం కన్న ముందు కొన్ని వేల మంది అవతార పురుషులు ఈ ప్రపంచములోకి వచ్చారు.

ప్రవక్తలందరి జీవితమును మనము కూలంకుశంగా పరిశీలించినచో ప్రాపంచికముగా మనకు కనిపించని ఎన్నో అతి సూక్ష్మమైన ఆధ్యాత్మిక ప్రభావాలను వారు ఈ ప్రపంచములో వదిలి వెళ్లినట్లు మనకు ఆనవాళ్ళు లభించును. కాని క్షుణ్ణముగా వివేకంతో పరిశీలించినచో వారు ఒక గొప్ప ఆధ్యాత్మిక ఫలితమును చేకూర్చు నిదర్శనమును వదిలి వెళ్ళినారని అర్థమవుతుంది.

కావున ఫలాన ప్రవక్త ఆరంభకాలంలో ఏ కార్యమును చక్కబెట్టెనని ప్రశ్నించడం చాలా సున్నితమైన అంశం. విశ్వాసులు చాలా క్షుణ్ణముగా ఈ విషయాలపై అవగాహనను పెంచుకోవాలి. ఒకవేళ ఒక ప్రవక్త ఆరంభ సమయంలో ఒక వ్యక్తికి ప్రాపంచిక నిదర్శనము లభించనందున అతడు ఆ ప్రవక్తను తిరస్కరించినచో, అతి పెద్ద మార్పు, విప్లవం కనిపించని పక్షంలో అతడు ప్రవక్తలందరిని విశ్వసించడం వీడాలి. ఎందుకనగా ఒకవేళ అతని ప్రామాణికము సరైనదే అయినచో గత ప్రవక్తలను కూడ వారు పరిశీలించాలి. ఆ విధముగా వారిని కూడ వారు వదిలి వేయవలెను. కాని ముసల్మానులు ప్రవక్తలు సత్యవంతులని విశ్వసించెదరు, కావున ప్రవక్తల జీవితంను పరిశీలించి నప్పుడు అతి సూక్ష్మముగా పరిశీలించవలెను.

ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కార్యములను నేను మీ ముందు ప్రస్తావించెదను. కాని వీటికన్న ముందు గుర్తుంచుకోవలసిన మరో విషయము ఏమిటనగా ప్రవక్తల ఆధ్యాత్మిక కర్తవ్యమే వారి ముఖ్య కార్యము. వాటిని గూర్చి నేను ఏమి ప్రస్తావించను. ఎందుకనగా ఒకవేళ నేను ఆధ్యాత్మిక కార్యమును ప్రస్తావించినచో ఒక అహ్మదియేతరుడు అది కేవలం మీ వాగ్దానము మాత్రమే, మేము ఎలా దానిని విశ్వసించగలమని ప్రశ్నించవచ్చును. ఉదా॥ ప్రవక్త యొక్క ముఖ్యోద్దేశము దైవంతో మానవున్ని అనుసంధానం చేయడం. కావున మిర్జా గారు తమను విశ్వసించే వారిని అల్లాహ్‌తో అనుసంధానం చేసినారని నేను ప్రకటించినచో దానిని మేము ఎలా విశ్వసించగలమని ఒక అహ్మది యేతరుడు ప్రశ్నించవచ్చును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ను విశ్వసించని వారు ఈ అంశంను ఏ విధముగా స్వీకరించగలరు. అందువలన నేను ఆయా ప్రస్తావనలను వీడుచున్నాను. కాని ఇతరులు స్వీకరించే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి కొన్ని ముఖ్యమైన అంశాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

**పవిత్ర ఖుర్‌ఆన్‌ను గూర్చి గల తప్పుడు ఆలోచనలను దూరం చేయడం**

దైవగ్రంథాలలో ప్రత్యేకించి పవిత్ర ఖుర్‌ఆన్‌పైనే అధికముగా తప్పుడు ఆలోచనలు ప్రజలలో వ్యాపించాయి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వాటిని కూడ దూరం చేసిరి.

(1) ఉదా॥ కొందరు పవిత్ర ఖుర్‌ఆన్ లో మార్పులు, చేర్పులు జరిగినవని, కొన్ని భాగాలు ప్రచురించబడలేదని తప్పుడు అభిప్రాయాలను కల్గి యుండిరి. వాటిని కూడ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం దూరం చేసిరి.

(2) రెండవ తప్పుడు ప్రచారం పవిత్ర ఖుర్‌ఆన్ గూర్చి ఏమి జరిగినదనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక భాగము ఆచరణ యోగ్యము కాదని భావించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అందుకు సమాధానంను చాలా వివేకంతో ఇచ్చిరి. వారు ఏ ఏ సూక్తులను ఆచరణయోగ్యము కాదని ప్రచారము చేయసాగిరో వాటి వాస్తవికతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం విడమర్చి తెల్పిరి. ఫలితముగా శత్రువులు కూడ ఆ వాస్తవమును ఎంతో ఆశ్చర్యముతో స్వీకరించిరి. ఈ విధముగా వారు నిరూపించిన ఆధారముగా చివరికి పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఏ సూక్తి కూడ రద్దుచేయబడినది కాదని విమర్శకులు కూడ అంగీకరించిరి.

(3) పవిత్ర ఖుర్‌ఆన్ విషయంలో ప్రజలలో ప్రచారము జరిగిన మూడవ తప్పిదము ఏమిటనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని వాస్తవాలన్ని గత కాలంలోనే పూర్తి అయినవి. భవిష్యత్తును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏమిలేదని ఆలోచించసాగిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వారి రచనల ఆధారముగా పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విజ్ఞాన, వివేకములు కేవలం గతం వరకే పరిమితము కావు. నేడు కూడ ఆ గ్రంథము నుండి ఎన్నోవిషయాలు బహిర్గత మవుచున్నవి. ఇక ముందు కూడ బహిర్గతమవునని నిరూపించిరి.

(4) ప్రజలకు కల్గిన నాలుగవ పొరపాటు ఏమిటనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల విషయాలు క్రమబద్ధముగా లేవు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వారి పొరపాటును కూడ సవరించిరి.

(5) ముస్లింలో, ముస్లిమేతరులలో ఇరువురిలో కూడ పవిత్ర ఖుర్‌ఆన్ లోని భావాలు సరిగా లేవని, అవి పదే పదే పేర్కొనబడ్డాయనే ఆలోచనలు కల్గినవి. అందుకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అలా అనవసరముగా పదే పదే ఒకే అంశం పేర్కొనబడలేదని నిరూపించిరి.

(6) పవిత్ర ఖుర్‌ఆన్ గుణపాఠం నేర్పడం కొరకే గత ప్రవక్తల స్మృతులను పేర్కొనడం జరిగినదని ముస్లింలు భావించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అవి కేవలం గుణపాఠం కొరకే పేర్కొనబడలేదని వాటిలో కూడ ముస్లిం సమాజాన్ని గూర్చి భవిష్యవాణులు గలవని నిరూపించిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో వాక్యాల రూపంలో పేర్కొనినట్లుగానే రాబోయే కాలంలో అలాంటి సంఘటనలు ఎదురవుతాయని అందుకు వారి ఘటనలను ఎంచుకొని తెలుపడం జరిగినదని తెల్పి చెప్పిరి.

(7) ముస్లింలలో, ముస్లిమేతరులలో ఇరువురిలో కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన వాక్యలన్ని చరిత్రకు భిన్నముగా ఉన్నవని సందేహాలు కలిగినవి.

అందుకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సర్వజ్ఞానుడని, అతడు వివరించిన విషయాలే సత్యవంతమైనవని ప్రపంచానికి తేల్చి చెప్పిరి.

(8) పవిత్ర ఖుర్‌ఆన్‌లో కొన్ని సంధర్భాలలో అతి చిన్న విషయాలను గూర్చి తెలుపడం జరిగినది. అలా తెలుపడం వలన మానవుని విజ్ఞాన, వివేకములు, మేధస్సు యొక్క పెరుగుదలలో నష్టము వాటిల్లునని ప్రజలు అభిప్రాయం పడుచుండిరి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏ విషయమును కూడ వృధాగా తెలుపలేదు. ప్రతి విషయం ఎంతో ప్రావీణ్యతతో కూడిన విషయములని నిరూపించిరి.

(9) మరి కొందరు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల వాగ్దానాలు చాలా వరకు నిరాధారమైనవని, వాటిని ఆధారాలతో నిరూపించలేమని తప్పుడు ప్రచారం చేయుచుండిరి. పవిత్ర ఖుర్‌ఆన్ అల్లాహ్ తాలా యొక్క గ్రంథమని, అందులో పేర్కొనబడిన విషయాలన్నింటిపై విశ్వాసంను కల్గి యుంటామని ప్రకటించు కుంటారు. అందులో అవసరం రాని విషయాలు ఎన్నో ఉన్నాయని వాటిని మేము ఎలా విశ్వసించగలమని తెల్పుచుంటారు. కాని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన వాగ్దానములన్నియు ఆధారాలతో కూడినవేనని, అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్ తన ప్రతి వాగ్దానమునకు ఒక ఆధారమును తానే స్వయముగా చూపునని, ఈ వ్యత్యాసమే పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ఇతర ధార్మిక గ్రంథాలకు గలవని తెల్పిరి. (10వ పేజిలో)

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగంలో హజ్రత్ ఉస్మాన్ రజి అమరత్వం మరియు ద్రోహుల ప్రస్తావన మరియు ఈ క్రమంలో హజ్రత్ అలీ రజి చేసిన ప్రయత్నాలను గురించి తెలుపడం జరిగింది.

కేంద్రంతో సత్సంబంధాలు ఏర్పడాలి. మరియు ఖిలాఫత్‌తో అనుబంధాలు ఏర్పడాలి. ఇలా ఏర్పడినప్పుడే సరైన శిక్షణ లభిస్తుంది. నేటి కాలంలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మనకు ఎం.టి.ఏ వ్యవస్థ అందుబాటులో ఉన్నది. ప్రసంగాలన్ని ప్రపంచమంతట చూపించడం, వినడం, వినిపించడం జరుగుతుంది. ఇతర కార్యక్రమాలను కూడ చూపించడం, వినిపించడం జరుగుతుంది. కావున క్రమ శిక్షణ కొరకు ఎం.టి.ఏయే గాకుండా స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను కూడ పఠించాలి. మరియు ఎం.టి.ఏ తో ఒక ప్రత్యేక అనుబంధాన్ని ఏర్పర్చుకోండి.

జమల్ యుద్ధంను గూర్చి మనకు ఈ క్రింది కథనాలు లభిస్తున్నాయి. జమల్ యుద్ధం హిజ్రి 36వ సంవత్సరములో హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ ఆయిషా రజిల మధ్య జరిగింది. హజ్రత్ ఆయిషా రజికు సహాయకులుగా హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ తల్హా రజిలు ఉన్నారు. హజ్రత్ ఆయిషా రజి యుద్ధ మైదానంలో ఒక ఒంటెపై కూర్చొని యుద్ధం చేశారు. ఆ కారణం చేతనే ఈ యుద్ధానికి జమల్ యుద్ధం అని పేరు వచ్చింది.

హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు హజ్రత్ అలీ రజి బైఅత్‌లోనే అమరులైనారు. ఎందుకనగా వారు తమ సంకల్పంను వీడినారు. పైగా హజ్రత్ అలీ రజికు సహకరించుటకు వాగ్దానం చేశారు. కాని వారు మాత్రం కొంత మంది దుష్టుల చేతులో అమరులైనారు. వారిని హతమార్చిన వారిని హజ్రత్ అలీ రజి శపించారు.

ఆ తరువాత సఫ్ఫైన్ యుద్ధం జరిగింది. ఈ యుద్ధం హిజ్రి 37వ సంవత్సరములో హజ్రత్ అలీ రజి మరిము హజ్రత్ అమీరే ముఆవియాల మధ్య జరిగింది. సఫ్ఫైన్ సిరియా మరియు ఇరాక్ దేశాల మధ్యలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం పేరు.

నెహెర్వాన్ యుద్ధము హిజ్రి 38వ సం॥లో సంభవించినది. బఘ్దాద్ మరియు వాస్తాకు మధ్యన నెహెర్వాన్ వున్నది. ఈ ప్రాంతములో హజ్రత్ అలీ రజి, ఖవారిజ్‌లకు మధ్య యుద్ధము సంభవించినది.

నేను కొన్ని అంత్యక్రియ ప్రార్థనలు చదివిస్తాను. వీటిలో మొదటిది గౌ॥ హుందహ్ అబ్బాస్ గారిది. వీరు గౌ॥ అబ్బాస్ బిన్ అబ్దుల్ ఖాదిర్ ఖైర్‌పూర్ అమరుని భార్య. 29 డిసంబర్ తేదీన 91 సం॥ల వయసులో సహజ మృతి చెందారు. మరో జనాజ రిజ్వాన్ సయాద్ నయామీ ఇరాఖ్ నివాసులది. నవంబర్ 13వ తేదీన 70 సం॥ల వయసులో మృతి చెందారు. మరో జనాజ గౌ॥ మలిక్ అలీ ముహమ్మద్ హిజ్కుహ్ జిల్లా సర్గోధా గారిది. వీరు ముహమ్మద్ అఫ్జల్ జఫర్ మురబ్బి జమాఅత్ కీన్యా గారి తండ్రి. ఆగస్టు 20వ తేదీన 90 సం॥ల వయసులో మృతి చెందారు. మరో జనాజ ఇహ్సాన్ అహ్మద్ లాహోర్ గారిది. వీరు షఫ్ఖత్ మహ్మూద్ గారి కుమారులు. జూలై 27వ తేదీన 35 సం॥ల వయసులో కరోనా మహమ్మారి బారిన పడి మృతి చెందారు. మరో అంత్యక్రియ ప్రార్థన గౌ॥ రియాజుద్దీన్ షంస్ గారిది. ఇన్నాలిల్లాహి వ ఇన్నా అలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 25 డిసంబర్ 2020, (25 ఫతహ్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ - اَلرَّحْمٰنِ الرَّحِيْمِ - مٰلِكِ يَوْمِ الدِّيْنِ -
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ - اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ -
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ -

గత జుమా ప్రసంగంలో హజ్రత్ ఉస్మాన్ రజి అమరత్వం మరియు ద్రోహుల ప్రస్తావన మరియు ఈ క్రమంలో హజ్రత్ అలీ రజి చేసిన ప్రయత్నాలను గురించి తెలుపడం జరిగింది. హజ్రత్ అలీ రజి రాబోవు ప్రస్తావనలో కూడ ఈ ప్రయత్నాలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక కీలకమైన అంశంను మన దృష్టికి తీసుకవస్తూ ఇలా తెలిపారు:

“మీరు కూడ అనుచరులను పోలినవారు కావున ముసల్మానులు ఏ విధముగా నాశనమైపోయారు? అందుకు గల కారణాలు ఏమిటి? అనే విషయాలను చారిత్రాత్మక ఆధారాలను అనుసరించి నేను మీ ముందు ప్రస్తావించదలిచాను. కావున మీరు చురుకుగా ఉంటూ, నూతనంగా మీలో కలుసు వారికి ఇస్లామీయ బోధనలను నేర్పించగలరు.” అనగా వారికి జమాఅత్ క్రమశిక్షణ మరియు ధార్మిక విద్యాభ్యాసంను నేర్పించవలెను. “హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో అనుచరుల వలన ఈ అలజడులు వెలువడలేదు. ఎవరైతే అనుచరుల వలనే ఈ అలజడులు వెలువడ్డాయి అని వాదిస్తారో వారికి సరైన అవగాహన లేదు. హజ్రత్ అలీ రజి మరియు ముఆవియాల కంటే గొప్ప వారు అనుచరులలో ఉన్నారనుటలో ఎలాంటి సందేహం లేదు. అయినా కూడ ఈ అలజడులకు మూలం అనుచరులు రజి కాదు, కేవలం నూతన ముస్లింలు మాత్రమే అని నేను ఖచ్చితముగా తెలుపగలను. వారికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యం లభించలేదు. హుజూర్ (స) సమావేశాలలో పాల్గొనలేదు. కావున నేను కూడ ఇలాంటి అలజడుల నుండి కాపాడు విధానాన్ని మీకు తెల్పుచున్నాను. ఈ కీలక అంశం వైపు శ్రద్ధ చూపుతున్నాను.” ఈ ప్రసంగం సమయంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఖాదియాన్‌లో ఉన్నారు. “అధిక సంఖ్యలో ఖాదియాన్‌కు రండి, పదే పదే రండి, ఫలితముగా మీ విశ్వాసం తాజాగా ఉంటుంది. మీలో దైవభీతి పెరుగుతుంది. ” (అన్వారే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పుట 171).

అనగా మీకు కేంద్రంతో సత్సంబంధాలు ఏర్పడాలి. మరియు ఖిలాఫత్‌తో అనుబంధాలు ఏర్పడాలి. ఇలా ఏర్పడినప్పుడే సరైన శిక్షణ లభిస్తుంది. నేటి కాలంలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మనకు ఎం.టి.ఏ వ్యవస్థ అందుబాటులో ఉన్నది. ప్రసంగాలన్ని ప్రపంచమంతట చూపించడం, వినడం, వినిపించడం జరుగుతుంది. ఇతర కార్యక్రమాలను కూడ చూపించడం, వినిపించడం జరుగుతుంది. కావున క్రమ శిక్షణ కొరకు ఎం.టి.ఏయే గాకుండా స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను కూడ పఠించాలి. మరియు ఎం.టి.ఏ తో ఒక ప్రత్యేక అనుబంధాన్ని ఏర్పర్చుకోండి. ప్రత్యేకించి జుమా ప్రసంగాలను ఎం.టి.ఏ ద్వారా తప్పకుండా వినుటకు ప్రయత్నించగలరు. ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకోండి, సరి చేసుకోండి, పటిష్టం చేసుకోండి.

జమల్ యుద్ధంను గూర్చి మనకు ఈ క్రింది కథనాలు లభిస్తున్నాయి. జమల్ యుద్ధం హిజ్రి 36వ సంవత్సరములో హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ ఆయిషా రజిల మధ్య జరిగింది. హజ్రత్ ఆయిషా రజికు సహాయకులుగా హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ తల్హా రజిలు ఉన్నారు. హజ్రత్ ఆయిషా రజి యుద్ధ మైదానంలో ఒక ఒంటెపై కూర్చొని యుద్ధం చేశారు. ఆ కారణం చేతనే ఈ యుద్ధానికి జమల్ యుద్ధం అని పేరు వచ్చింది. హజ్రత్ ఆయిషా రజి హజ్ యాత్రను కొనసాగించుటకు

మక్కాకు వెళ్ళారు. కావున వారు రజి మక్కాలో ఉన్న సమయంలోనే హజ్రత్ ఉస్మాన్ రజి అమరత్వం గూర్చి సమాచారం అందినది. ఉమ్రా కార్యక్రమము పూర్తి చేసుకొని హజ్రత్ ఆయిషా రజి మదీనాకు బయలుదేరగా మార్గ మధ్యంలోనే అనగా సర్ఫ్ అనే ప్రాంతానికి చేరుకున్న తరుణంలో ఉబైద్ బిన్ సల్మా ఎదురుపడి హజ్రత్ ఉస్మాన్ రజి అమరుడైనారని మరియు హజ్రత్ అలీ రజి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారని మదీనా మునవ్వరాలో సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయనే సమాచారంను అందించారు. కావున సమాచారం తెలుసుకున్న తరువాత హజ్రత్ ఆయిషా రజి తిరిగి మక్కాకు ప్రయాణమైయ్యారు. ఆపై హజ్రత్ ఉస్మాన్ రజి అమరత్వానికి ప్రతీకారం తీర్చుకొనుటకు మరియు అలజడులను అంతమొందించుటకు మక్కాలో ప్రజలను ఏకం చేయసాగారు. హజ్రత్ ఆయిషారజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజిల నాయకత్వంలో అనేక మంది ఏకమైయ్యారు. వారి ఆధ్వర్యంలో ఏకమైన ఈ సైన్యం మక్కా నుండి బస్రా వైపు బయలుదేరింది. ఆ సైన్యం బస్రాకు వెళ్ళు తున్న విషయం తెలుసుకున్న హజ్రత్ అలీ రజి తన సైనిక బృందంను తీసుకొని బస్రాకు బయలుదేరారు. హజ్రత్ ఆయిషా రజి బస్రా చేరుకొని అక్కడి ప్రజలను తమకు మద్దతుగా నిలువాలని కోరుకున్నారు. ఈ క్రమంలో బస్రా ప్రజలలో అధికులు హజ్రత్ ఆయిషా రజికు సహకరించుటకు ముందుకు వచ్చారు. కాని కొద్ది మంది మాత్రం హజ్రత్ అలీ రజి నియమించిన బస్రా అధికారి ఉస్మాన్ బిన్ హనీఫ్ రజి చేతిపై బైఅత్ చేస్తూ తోడుగా నిలుస్తామని ప్రమాణం చేశారు. ఆ సమయంలో ఇరుపక్షాలలో కొద్ది మేరకు యుద్ధం జరిగింది. హజ్రత్ అలీ రజి కూడ తన సైన్యంతో బస్రా చేరుకున్నారు. ఆపై వారు హజ్రత్ ఆయిషా రజి సైనిక స్థావరాల సమీపంలోనే తమ స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇరుపక్షాల వారి మధ్య రాయభారాలు కొనసాగాయి, సమాలోచనలు జరిగాయి. చివరికి వారి ప్రయత్నాలు విజయ వంతమైనాయి. కాని హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన బృంద సభ్యులలో కొందరు హజ్రత్ అలీ రజిసైన్యంలో ముందే చేరిపోయినందున, ప్రయత్నాలు విజయవంతమైనను ఒక అర్ధరాత్రి అకస్మికముగా హజ్రత్ ఆయిషా రజి సైన్యంపై దాడి చేసి రక్తపాతం సృష్టించారు. ఫలితముగా యుద్ధం మొదలైనది. హజ్రత్ అయిషా రజి ఒంటేపై కూర్చొని యుద్ధం చేస్తున్నారు. అనుచరులు హజ్రత్ ఆయిషా రజిను కాపాడు కొనుటకు ఒంటె చుట్టు ప్రక్కల నిలబడి యుద్ధం చేయసాగారు, కాని ఒకరి తరువాత మరో అనుచరుడు తమ ప్రాణాలను వీడసాగారు. ఈ యుద్ధ వాతవరణాన్ని చూసిన హజ్రత్ అలీ రజి హజ్రత్ ఆయిషా రజి ఒంటెపై ఉన్నంత వరకు ఈ యుద్ధం ఆగదు అని భావించి, తమ వీరులలో కొంత మందిని "ఏదో ఒక విధముగా హజ్రత్ ఆయిషా రజి ఒంటెను నేలకూల్చుమని " ఆదేశించారు. ఎందుకనగా ఒంటే కూర్చున్నప్పుడే యుద్ధం నిలిచిపోతుందని భావించారు. కావున ఒక వ్యక్తి ఒంటె వద్దకు చేరుకొని దాని కాళ్ళను ఖడ్గంతో నరికివేయగా, ఆ ఒంటె గట్టిగాఅరుస్తు నేలపై కూర్చుండి పోయింది. హజ్రత్ అలీ రజి సైన్యం ఆ ఒంటె వద్దకు చేరుకొని హజ్రత్ ఆయిషా రజిను కాపాడుటకు చుట్టు నిలిచారు. ఫలితముగా హజ్రత్ ఆయిషా రజి సైన్యం చెల్లాచెదురై పోయినది. అప్పుడు హజ్రత్ అలీ రజి ఆయుధాలు పడవేసిన వారు, ఇంట్లోకి చేరి తలుపులు మూసుకున్నవారు సురక్షితముగా ఉంటారు, వారిని వెంబడించడం గాని వారి సంపదను ధార్మిక సంపధగా భావించి వారిపై ఎలాంటి దౌర్జన్యం చేయడం గాని జరుగదు అని ప్రకటన చేశారు. హజ్రత్ అలీ రజి సైన్యం ఆ ఆదేశాలను శిరసా పాటించింది. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి మరియు హజ్రత్ తల్హా రజి ఆ యుద్ధంలోనే మీరమరణం పొందారు. (అల్ కామిల్ ఫిత్తారీఖ్, ఇబ్నుల్ అసీర్, సంపుటి 3, పుట 99-149, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003).

ఇది ఇబ్నే అసీర్‌కు చెందిన చారిత్రక పుస్తకము నుండి దీనిని కేవలం సారంశముగా మాత్రమే సేకరించబడింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఈ విషయాన్ని గూర్చి ఈ విధముగా తెలిపారు: " హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన వారిలోని కొందరు హజ్రత్ ఆయిషా రజి వద్దకు చేరుకొని హజ్రత్ ఉస్మాన్ రజిను హత్యచేసిన వారితో ప్రతికారం తీర్చుకొనుటకై జిహాద్ ప్రకటన చేయమని ప్రోత్సహించారు. కావున వారు రజి ఈ కార్యసిద్ధికై ప్రకటన చేస్తూ అనుచరుల సహాయాన్ని కోరారు. ఈ క్రమంలోనే హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు కూడ వారికి సహాకరించుటకు ముందుకు వచ్చారు. ఫలితముగా హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ ఆయిషా రజిల కూటమి అయినా హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజిల సైన్యాల మధ్య యుద్ధ ప్రారంభమైనది." అనగా హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు హజ్రత్ ఆయిషా రజి సైన్యంలో ఉన్నారు. వీరి సైన్యమే ప్రధానమైనది. అలా హజ్రత్ ఆయిషా రజి మరియు హజ్రత్ అలీ రజి సైన్యాల మధ్య యుద్ధం జరిగింది. కావున "ఈ యుద్ధానికే జమల్ యుద్ధమని పేరు వచ్చింది. ఈ యుద్ధం ప్రారంభం కావడానికి ముందే హజ్రత్ జుబైర్ రజి హజ్రత్ అలీ రజి నోటి వెంట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని ఆలకించి యుద్ధం నుండి వైదొలిగారు. అంతేగాకా హజ్రత్ అలీ రజితో యుద్ధం చేయనని ప్రమాణం కూడ చేశారు. అంతేగాకా అర్థం చేసుకోవడంలో పొరపాటు జరిగిందని ఒప్పుకున్నారు. మరోవైపు హజ్రత్ తల్హా రజి కూడ తన మరణం కంటే ముందే హజ్రత్ అలీ రజి బైఅత్ చేశారు. " గత జుమా ప్రసంగంలో కూడ ఈ విషయంను గూర్చి తెలియజేయడం జరిగింది. "కథనాలలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. తీవ్ర గాయాలతో వారు బాధపడుతున్న సమయంలో ఒక వ్యక్తి వారి ముందు నుండి వెళ్ళుచుండగా నీవు ఏ వర్గానికి చెందిన వాడివి అని హజ్రత్ తల్హా రజి అడిగి తెలుసుకోగా, ఆ వ్యక్తి తాను హజ్రత్ అలీ రజి వర్గానికి చెందిన వాడిను అని సమాధానం ఇచ్చాడు. అందుకు హజ్రత్ తల్హా రజి అతని చేతిపై చేయి వేసి, నీ చేతిని హజ్రత్ అలీ రజి చేతిగా భావిస్తూ నేను మరల హజ్రత్ అలీ రజి బైఅత్ చేస్తున్నాను అని అంగీకరించారు. మొత్తానికి అనుచరులలో అధికులకు ఉన్న సందేహం జమల్ యుద్ధ సమయంలోనే దూరమైనది కాని, హజ్రత్ ముఆవియా రజి సందేహం దూరం కానందున సఫ్ఫైన్ యుద్ధం జరిగింది. " (ఖిలాఫతే రాషిద, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 15, పుట 485-486).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి మరొక సందర్భములో ఇలా తెలిపారు: "హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన వారు నలువైపుల పారిపోయారు. పైగా వారు తమను తాము నిర్ధోషులుగా నిరూపించుకోవడం కోసం ఇతరులపై ఆరోపణలు చేయడం ప్రారంభించారు. హజ్రత్ అలీ రజి ముసల్మానుల నుండి బైఅత్ తీసుకున్న విషయం తెలియగానే హజ్రత్ అలీ రజిపై ఆరోపణలు చేయుటకు ఒక మంచి అవకాశం దుష్టులకు లభించినది. పైగా హజ్రత్ ఉస్మాన్‌రజిను హతమార్చిన వారిలో కొందరు అమాయకత్వంను ప్రదర్శిస్తూ హజ్రత్ అలీ రజి చుట్టు చేరుకున్నారు. కావున మరి కొందరికి హజ్రత్ అలీ రజిపై ఆరోపణలు చేయుటకు చక్కటి అవకాశం లభించినది. కావున వారిలో మక్కాకు పారిపోయిన కొందరు ద్రోహులు ఎలాగైన హజ్రత్ ఉస్మాన్ రజి హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలని, వారిని వదలకూడదని అందుకు జిహాద్‌ను ప్రకటించాలని ఒత్తిడి చేశారు. కావున హజ్రత్ ఆయిషా రజి జిహాద్ ప్రకటన చేస్తూ అనుచరులను తమకు సహకరించాలని కోరారు. హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు ఎంత త్వరగా వీలైనచో అంత త్వరగా హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చిన వారి నుండి ప్రతీకారం తీర్చుకోవాలనే నిబంధనతోనే హజ్రత్ అలీ రజి బైఅత్ చేశారు. "ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా" అనే వారి నిబంధనలో హజ్రత్ అలీ రజికు అనేక సమస్యలు ఎదురవుచుండెను. ఎందుకనగా హజ్రత్ అలీ రజి ముందుగా అన్ని రాష్ట్రాల వ్యవస్థను చక్కదిద్దుటకు ప్రయత్నించసాగారు. అందుకు కారణం వారు ముందు ఇస్లాంను కాపాడుటకే ప్రాధాన్యత నిచ్చారు. తరువాత దోషులను శిక్షించ వచ్చునని భావించారు. అలా దోషులను గుర్తించుటలో కూడ సులువు అవుతుందని భావించారు. ఒకవైపు దోషులు అమాయకత్వమును ప్రదర్శిస్తూ అందరి కంటే ముందుగా హజ్రత్ అలీ రజి చెంతకు చేరి ఆపై వారే ఇస్లాంలో విభేదాలు తలెత్తుతున్నాయి అని భయాందోళనలు సృష్టించసాగారు. వారి అట్టి చర్యల వలన వారే ఈ అలజడులకు ముఖ్యకారకులనే అనుమానం హజ్రత్ అలీ రజికు కలుగలేదు. ఇతరులు మాత్రం వారిని అనుమానించేవారు కాని హజ్రత్ అలీ రజి వారిని అనుమానించలేక పోయారు. అనేక మంది ఇతర అనుచరులు రజి కూడ వారిని అనుమానించ సాగారు. ఈ కారణంగా హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు హజ్రత్ అలీ రజి తన వాగ్దానంను మర్చిపోయారని భావించసాగారు. ఎందుకనగా వారు పై నిబంధనతోనే బైఅత్ చేశారు. కావున వారి దృష్టిలో హజ్రత్ అలీ రజి వారి నిబంధనను పూర్తి చేయలేక పోయారు. కావున వారు ధర్మశాస్త్రము ప్రకారం తమను తాము బైఅత్ నుండి వేరుగా భావించుకోసాగారు. హజ్రత్ ఆయిషా రజి ప్రకటన వారి వరకు చేరగా, వారు కూడ హజ్రత్ ఆయిషా రజితో కలిసి పోయారు. అలా అందరు కలిసి బస్రా వైపు ప్రయాణం సాగించారు. బస్రా ప్రజలు వారితో కలిసి పోకూడదని బస్రా గవర్నర్ ప్రజలను వారికి దూరముగా ఉంచాడు. కాని ప్రజలకు హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు ఒక నిబంధన మేరకే అది కూడ బలవంతముగా బైఅత్ చేశారని తెలియగా వారు కూడ వచ్చి హజ్రత్ ఆయిషా రజి సైన్యంలో చేరిపోయారు. హజ్రత్

అలీ రజికు వారి సైన్యంను గూర్చి తెలియగానే వారు కూడ ఒక సైన్యాన్ని సిద్ధము చేసుకొని బస్రాకు ప్రయాణమైయ్యారు. బస్రా చేరుకొని వారు ఒక వ్యక్తిని హజ్రత్ ఆయిషా రజి మరియు తల్హా రజి, జుబైర్ రజిల వద్దకు రాయబారిగా పంపారు. ఆ వ్యక్తి ముందుగా హజ్రత్ ఆయిషా రజి వద్దకు చేరుకొని వారి ఉద్దేశమును అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు మేము కేవలం అలజడులను అంతమొందించి, హజ్రత్ ఉస్మాన్ రజిహత్యకు ప్రతీకారం తీర్చుకోవడం కోసమే వచ్చామని తెలిపారు. ఆ తరువాత ఆ వ్యక్తి హజ్రత్ తల్హా రజి మరియు జుబైర్‌ల రజిను పిలిపించి, మీరు యుద్ధానికి సిద్ధ కావడానికి గల కారణాలు ఏమిటి? అని ప్రశ్నించారు. అందుకు వారు రజి కూడ శాంతి సామరస్యములను నెలకొల్పడమే అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ వ్యక్తి ఒకవేళ మీరు శాంతి, సామరస్యములనే ఆకాంక్షించినచో అందుకు మీరు ఎంచుకున్న విధానం సరైనది కాదు, దీని వలన ఇంకా అలజడులు తలెత్తుతాయి, ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఒక వ్యక్తిని హతమార్చినచో అతని వైపు నుండి ప్రతీకారం తీర్చుకోవడం కోసం వేలాది మంది ముందుకు వస్తారు. ఒకవేళ వారిని అణిచివేయుటకు ప్రయత్నించినచో అందుకు అనేక రెట్లు ఎక్కువ మంది ముందకు వస్తారు, అలా ఈ పరంపర కొనసాగుతూనే ఉంటుంది, కావున ముందుగా దేశ ప్రజలను ఐక్యత అనే త్రాడులో మమేకం చేసి ఆ తరువాత్త దుష్టులను శిక్షించవచ్చును, అంతేగాని ఈ సంక్లిష్ట పరిస్థుతులలో ఏ ఒక్కరిని శిక్షించినను అది దేశ బధ్రతకే ప్రమాదం కావచ్చును. కావున ముందుగా వ్యవస్థను పటిష్టం చేసుకుందాం, ఆ తరువాత దోషులను శిక్షించుదాం, అందుకు ముందుగా వ్యవస్థను పటిష్టం చేద్దాం ఆ తరువాత దోషులను శిక్షిద్దాం అని తెలిపారు. అప్పుడు వారు ఒకవేళ హజ్రత్ అలీ రజి ఆలోచనలు ఈ విధముగా ఉన్నచో వారిని ఆహ్వానించండి మేము వారితో కలిసిపోతాం అని కబురు పంపారు. అప్పుడు ఆ రాయబారి హజ్రత్ అలీ రజికు కబురు పంపారు. అలా ఇరుపక్షాల ప్రతినిధులు చర్చించు కోకుండానే యుద్ధం చేయడం సమంజసం కాదని ముందుగా శాంతియుత వాతవరణాన్ని నెలకొలపాలని తీర్మాణించుకున్నారు. ఈ విషయం అబ్దుల్లాహ్ బిన్ సబా మరియు అతనితో ఉన్నటు వంటి హజ్రత్ ఉస్మాన్ హంతకులకు తెలియగానే వారు భయభ్రాంతులకు గురైనారు. ఫలితముగా వారు రహస్యముగా ఒకచోట సమావేశమైయ్యారు. ముసల్మానులు ఐక్యమత్యముతో మెలిగినచో అది తమకు చాలా పెద్ద ప్రమాదమని భావించారు, ఎందుకనగా ముసల్మానులు పరస్పరం యుద్ధం చేసుకున్నంత కాలం మాత్రమే హజ్రత్ ఉస్మాన్ రజి హంతకులు సురక్షితముగా ఉండగలరని, ఒకవేళ ఐక్యమత్యముగా ఉన్నచో వారికి నూకలు చెల్లినట్లే అని. ఎక్కడ కూడ వారికి ఆశ్రయం లభించదని భావించారు. కావున ఏ విధముగానైన ఆ ఇరువర్గాల మధ్య సంధి కుదరకుండా చూడాలని నిర్ణయించుకున్నారు. అంతలోనే హజ్రత్ అలీ రజి కూడ బస్రా చేరుకున్నారు. హజ్రత్ అలీ రజి బస్రా చేరుకున్న రెండవ రోజు హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ తల్హా రజిలతో సమావేశమైయ్యారు. సమావేశ సమయంలో హజ్రత్ అలీ రజి హజ్రత్ జుబైర్ రజితో మీరు నాతో యుద్ధం చేయడానికి ఇక్కడ సైన్యాన్ని సిద్ధం చేసుకున్నారు కాని దేవుని ముందు చెప్పడానికి ఏదైన కారణాన్ని ఆలోచించుకున్నారా?, ఎన్నో రకాల త్యాగాలు బలిదానాల తరువాత సుస్థిర పడుచున్న ఇస్లాంను మీరు ఎందకు నాశనం చేయాలని చూస్తున్నారు?, నేను మీ సోదరుడిని కాదా?, గతంలో ఒకరి రక్తం మరోకరిపై నిషేదించబడింది, కాని మరేకారణం చేత నేడు అనుమతించబడింది?, ఏదేని నూతన ఆదేశం అవతరించినచో సబబుగానే ఉండేది, కాని ఎలాంటి నూతన ఆదేశం అవతరించలేదు కదా!, అలాంటప్పుడు మరి ఈ యుద్ధం ఎందుకు? అని ప్రశ్నించారు. అప్పుడు హజ్రత్ తల్హా రజి హజ్రత్ అలీ రజితో ఇలా అన్నారు: హజ్రత్ ఉస్మాన్ రజిను హత్య చేయించుటకు మీరే ప్రజలను రెచ్చగొట్టారు. అందుకు హజ్రత్ అలీ రజి వారితో ఇలా అన్నారు: హజ్రత్ ఉస్మాన్ రజిహత్యలో పాల్గొన్నవారిని నేను శపిస్తున్నాను. ఆ తరువాత హజ్రత్ అలీ రజి హజ్రత్ జుబైర్ రజితో ఇలా అన్నారు: దేవుని ప్రమాణం నీవు అలీ రజితో యుద్ధం చేయుదువు, ఆ సమయంలో నీవు దౌర్జన్యుడవు అనగా హజ్రత్ జుబైర్‌ను ఉద్దేశించి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి నీకు గుర్తులేదా? అనిఅడిగారు. ఈ విషయాన్ని విన్న తరువాత హజ్రత్ జుబైర్ రజి తన సైన్యం వైపు తిరిగి వెళ్ళిపోయారు, ఆపై హజ్రత్ అలీ రజితో ఎన్నడు యుద్ధం చేయనని ప్రమాణం చేశారు. అంతేగాకా తప్పుగా అర్థం చేసుకోవడం వలనే ఇలా జరిగిందని అంగీకరించారు. ఈ విషయం సైన్యానికి తెలియగానే ఇక యుద్ధం జరుగదు, సంధి కుదురుతుందని అందరు సంతృప్తితో ఉన్నారు. కాని దుష్టులకు మాత్రం భయాందోళనలు ఎక్కువయ్యాయి. అలజడలు సృష్టించిన వారికి సహజంగానే భయభ్రాంతులు కల్గుతుంటాయి. కావున వారు కూడ భయభ్రాంతులకు గురి కాసాగారు. కాని రాత్రి కాగానే వారు ఆ సంధిని అడ్డుకోవడం కోసం హజ్రత్ అలీ రజి సైన్యంలో ఉన్నవారు కొందరు హజ్రత్ ఆయిషా రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి సైన్యంపై అకస్మికముగా దాడి చేసి రక్తపాతాన్ని సృష్టించారు. వారి సైన్యంలో ఉన్న దుష్టులు హజ్రత్ అలీ రజి సైన్యంపై దాడిచేసి రక్తపాతాన్ని సృష్టించారు. ఇరు సైన్యాలు అనగా హజ్రత్ అలీ రజి సైన్యంలో హజ్రత్ ఆయిషా రజి సైన్యంలో ఆ దుష్టులు చేరిపోయారు. ఇరువర్గాల వారు ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నట్లు వ్యవహరించారు గాని పరస్పరం దాడి చేసుకోలేదు. ఫలితముగా ఒక్కసారిగా అరుపులు కేకలు వినిపించసాగాయి. ప్రతి వర్గం వారు తమ ప్రత్యర్థి వర్గం తమను మోసం చేశారని భావించుకోసాగారు. వాస్తవానికి ఇది కేవలం సబా వర్గానికి చెందిన వారి పన్నాగం మాత్రమే. యుద్దం ప్రారంభం కాగానే ఎవరైన వెళ్ళి హజ్రత్ ఆయిషా రజికు నచ్చజెప్పండి తద్వారా ఈ యుద్ధం ఆగిపోతుందని, అల్లాహ్ తాలా వారి ద్వారా ఈ అలజడులను అంతమొదించునని హజ్రత్ అలీ రజి పిలుపు నిచ్చారు. ఈ క్రమంలో హజ్రత్ ఆయిషా రజి ఒంటెను ముందుకు తీసుకరావడం జరిగింది. కాని ఫలితం మాత్రం అందుకు భిన్నముగా మరియు భయంకరముగా వెలువడింది. తమ ప్రయత్నం అంతయు నీరుగారి పోతుందనే భయంతో దుష్టులు ఉద్దేశ పూర్వకముగానే హజ్రత్ ఆయిషా రజి ఒంటెపై బాణాలు వేయసాగారు. మరోవైపు హజ్రత్ ఆయిషా రజి ఓ ప్రజలారా! యుద్ధాన్ని ఆపండి, దేవునిపట్ల ప్రళయ దినము పట్ల భయాన్ని పెంచుకోండి అని చాలా గట్టిగా ప్రకటన చేయసాగారు. అయినా కూడ దుష్టులు తమ చేష్టలను వీడకుండా అదే పనిగా హజ్రత్ ఆయిషా రజిఒంటెపై బాణాలు సంధించసాగారు. బస్రా ప్రజలు హజ్రత్ ఆయిషా రజి సైన్యంలో పాల్గొనడమే గాకుండా హజ్రత్ ఆయిషా రజి ఒంటెకు చుట్టు ప్రక్కలే ఉంటూ వారిని రక్షించుటకు ప్రయత్నిస్తున్నారు. కావున వారు ఈ దృశ్యాలను చూసి ఆవేశానికి గురైయ్యారు. విశ్వాసుల తల్లి పట్ల వ్యవహరిస్తున్న విధానంను చూసి వారి కోపం హద్దులు మీరసాగింది. ఫలితముగా వారు తమ ఖడ్గాలను తీసుకొని తమ ప్రత్యర్థి వర్గంపై దాడిచేయడం ప్రారంభించారు. అలా చివరికి హజ్రత్ ఆయిషా రజి ఒంటె యుద్ధానికి కేంద్ర బింధువుగా మారిపోయింది. అనుచరులు మరియు పెద్ద పెద్ద వీరులు ఒంటె చుట్టు నిలబడి ప్రత్యర్థుల దాడులను ఎదుర్కొసాగారు. ఆ క్రమంలో వారు ఒకరి తరువాత మరోకరు అమరులు అవుతూ పోయారు. అయినా కూడ వారు ఆ ఒంటెను వదిలి పారిపోలేదు. హజ్రత్ జుబైర్ రజి యుద్ధంలోనే పాల్గొనలేదు. మరోవైపు వెళ్ళిపోయారు. ఒక దుష్టుడు వారిని అనుసరిస్తూ , వారు నమాజ్ సల్పుచుండగా వారిని ఆ స్థితిలోనే అమరుడిని చేశాడు. హజ్రత్ తల్హా రజి యుద్ధ మైదానంలో దుష్టుల చేతులో అమరుడైనారు. హజ్రత్ ఆయిషా రజి ఆ యుద్ధం నుండి తప్పుకోనంత వరకు ఈ యుద్ధం ఆగిపోదని భావించిన కొందరు వ్యక్తులు వారి ఒంటె కాళ్ళను నరికివేశారు. ఆపై ఒంటె నుండి హజ్రత్ ఆయిషా రజిను సురక్షితముగా క్రిందికి దించి ప్రక్కకు తీసుకవెళ్ళిన తరువాత యుద్ధం ఆగిపోయింది. ఈ వాతవరణంను చూసి హజ్రత్ అలీ రజి ముఖము దు:ఖంతో ఎరుపు రంగులోకి మారిపోయింది. కాని అప్పటికే చాలా నష్టం జరిగిపోయింది. యుద్ధం ముగిసిన తరువాత శవాలలో హజ్రత్ తల్హా రజి శవం లభించినప్పుడు హజ్రత్ అలీ రజి చాలా బాధపడ్డారు. ఈ ఘటనలను చూసినచో ఇందులో అనుచరులు ప్రమేయ మేమియు లేదని, ఇది కేవలం హజ్రత్ ఉస్మాన్ రజిను హత్యచేసిన దుష్టుల దుర్మార్గమేనని ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు హజ్రత్ అలీ రజి బైఅత్‌లోనే అమరులైనారు. ఎందుకనగా వారు తమ సంకల్పంను వీడినారు. పైగా హజ్రత్ అలీ రజికు సహకరించుటకు వాగ్ధానం చేశారు. కాని వారు మాత్రం కొంత మంది దుష్టుల చేతులో అమరులైనారు. వారిని హతమార్చిన వారిని హజ్రత్ అలీ రజి శపించారు.

(అన్వారే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పుట 198-201).

జమల్ యుద్ధం ముగిసిన తరువాత హజ్రత్ అలీ రజి హజ్రత్ ఆయిషా కొరకు ప్రయాణ ఏర్పాట్లు, ప్రయాణంలో కావలసిన సామాగ్రి మొ॥నవి ఏర్పాటు చేశారు. పైగా హజ్రత్ ఆయిషా రజికు వీడుకోలు పలుకుటకు స్వయముగా వచ్చారు. హజ్రత్ ఆయిషా రజితో పాటు ప్రయాణం చేయుటకు సిద్ధమైన వారిని కూడ వారు పంపించారు. హజ్రత్ ఆయిషా రజి ప్రయాణిస్తున్న రోజు హజ్రత్ అలీ రజి స్వయముగా వచ్చి వారి కోసం గౌరవంగా నిలబడ్డారు. అందుకు హజ్రత్ ఆయిషా రజి ప్రజలందరి ముందుకు వచ్చి ప్రజలను ఉద్దేశించి ఈ విధముగా ప్రసంగించారు: ఓ నా కుమారులారా! మనం పరస్పరం

సమస్యలను సృష్టించుకొని, పరస్పరం బాధించుకొని ఒకరినొకరం మనస్పర్థాలకు గురైనాము. కావున ఇక ముందు ఎవరు కూడ ఎవరి మూలంగా ఒకరినొకరు బాధించుకోకూడదు. దేవుని ప్రమాణం! నాకు మరియు హజ్రత్ అలీ రజి ప్రారంభం నుండి ఏనాడు కూడ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండెను. కేవలం ఒక వ్యక్తికి తన అత్తవారింటి విషయంలో ఉండే చిన్న చిన్న సాధారణ భేదాభిప్రాయాలే ఉండేవి. అనగా చిన్న చిన్న అభిప్రాయ బేధాలు. నా సత్కార్యములకు మూల కారకులు హజ్రత్ అలీ రజి. అప్పుడు హజ్రత్ అలీ రజి ప్రజలను ఉద్దేశిస్తూ, ఓ ప్రజలారా! హజ్రత్ ఆయిషా రజి మంచి వాక్యమును మరియు సత్యమును పలికారు. నాకు మరియు హజ్రత్ ఆయిషా రజికు ఇలాంటి చిన్నచిన్న అభిప్రాయ బేధాలే ఉండేవి. హజ్రత్ ఆయిషా రజి ఈ ఇహపరలోకంలో మీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణి అని తెలిపారు. ఆ తరువాత హజ్రత్ అలీ రజి హజ్రత్ ఆయిషా రజికు వీడుకోలు పలుకుటకు కొన్ని మైళ్ళ దూరం వరకు ప్రయాణించారు. ఆ తరువాత హజ్రత్ అలీ రజి తన ఇద్దరు కుమారులతో మీరు హజ్రత్ ఆయిషా రజితో పాటు మక్కాకు వెళ్ళి ఒక రోజు బస చేసిన తరువాత తిరిగి రండి అని ఆదేశించారు.(తారీఖే తబ్రీ, సంపుటి 3, పుట 60-61, బాబ్ తజ్‌హిజ్ అలీ అలైహిస్సలాం ఆయిషా మినల్ బస్రా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987).

ఇప్పటి వరకు నేను చదివి వినిపించిన కథనము తబ్రికి చెందిన కథనము.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు:

హజ్రత్ తల్హా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ చాలా కాలం వరకు జీవించి ఉన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి అమరులైన తరువాత ముసల్మానులలో ఏర్పడిన విభేధాల సమయంలో ఒక వర్గం వారు మనం హజ్రత్ ఉస్మాన్ రజి హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలని వాదించారు. ఆ వర్గానికి హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ ఆయిషా రజిలు నాయకత్వంను వహించారు. కాని మరో వర్గం మాత్రం ముసల్మానులు చెల్లా చెదరవుచున్నారు, మనుషులన్నాక మరణిస్తూనే ఉంటారు, కావున ముందు మనం ముసల్మానులను ఏకం చేసి, ఇస్లాం వైభవాన్ని, ప్రతిష్ఠను కాపాడుకుందాం , ఆ తరువాత దోషులను శిక్షించుకుందాము అని వాదించారు. ఈ రెండవ వర్గానికి హజ్రత్ అలీ రజి నాయకత్వం వహించసాగారు. ఈ విభేధాలు ఎంతగా పెరిగాయనగా చివరికి హజ్రత్ అలీ రజి హజ్రత్ ఉస్మాన్ హంతకులను ఉద్దేశపూర్వకముగానే కాపాడుతున్నారు అని హజ్రత్ ఆయిషా రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజిలు ఆరోపణలు చేయు స్థాయికి చేరుకున్నాయి. మరోవైపు హజ్రత్ అలీ రజి వెంటనే ప్రతీకారం తీసుకోవాలని వాదిస్తున్న వారికి కేవలం వారి స్వార్థమే ముఖ్యం గాని ఇస్లాం గురించి వారికి ఎలాంటి చింతన లేదు అని హజ్రత్ అలీ రజి ఆరోపణలు చేయసాగారు. ఒక రకముగా చూసినచో ఈ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. చివరికి ఇరు పక్షాల వారిలో యుద్ధం కూడ ప్రారంభమైనది. ఆ యుద్ధంలో హజ్రత్ ఆయిషా రజి సైన్యానికి నాయకత్వం వహించారు. వారు ఒంటెపై కూర్చొని సైన్యానికి దిశ నిర్దేశాలు చేయసాగారు. హజ్రత్ తల్హా రజి మరియు హజ్రత్ జుబైర్ రజిలు కూడ ఆ యుద్ధంలో పాల్గొన్నారు. అలా ఆ ఇరు వర్గాల మధ్య యుద్ధం ప్రారంభం కాగానే ఒక అనుచరుడు హజ్రత్ తల్హా రజివద్దకు వచ్చి వారితో ఇలా అన్నారు: తల్హా నీకు ఫలాన సందర్భము గుర్తున్నదా?. ఒక సమావేశంలో నేను నీవు కూర్చొని ఉండగా " తల్హా ఒక సమయంలో నీవు ఒక సైన్యంలో ఉంటావు, అలీ మరోక సైన్యంలో ఉంటాడు. ఆ సమయంలో అలీ సత్యం వైపు ఉంటాడు, నీవు అసత్యం వైపు ఉంటావు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన విషయాన్ని మర్చిపోయావా?" అని అడిగారు. ఈ విషయం వినగానే హజ్రత్ తల్హా రజికు జ్ఞానోదయమైనది. వెంటనే ఆఁ నాకు గుర్తుకు వచ్చింది అని తెలిపి వారు అక్కడి నుండి లేచి సైన్యంనుండి బయటికి వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని పూర్తి చేయుటకు వారు వెళ్ళిపోవుచుండగా హజ్రత్ అలీ రజి సైన్యానికి చెందిన ఒక దుష్టుడు వారిని వెంబడించి చురకత్తితో వారిపై దాడి చేసి వారిని హత్య జేశాడు. హజ్రత్ అలీ రజి తన గుడారంలోనే కూర్చొని ఉన్నారు. అంతలో ఆ దుష్టుడు బహుశా అలీ రజి అతనికి గొప్ప బహుమానంను అనుగ్రహించుననే ఉద్దేశంతో పరుగెత్తుకుంటూ వచ్చి ఓ అమీరుల్ మోమినీన్! నేను మీ శత్రువు మరణపు శుభవార్తను అందిస్తున్నాను అని తెలుపగా, నా శత్రువు ఎవరు? అని హజ్రత్ అలీ రజి ప్రశ్నించారు. అందుకు ఆ దుష్టుడు ఓ అమీరుల్ మోమినీన్! నేను తల్హా రజిను హత్య చేశాను అని తెలిపాడు. అందుకు హజ్రత్ అలీ రజి ఓ వ్యక్తి! నేను కూడ నీకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నుండి ఒక శుభవార్తను అందిస్తున్నాను నీవు నరకంలో పడవేయుదువు గాక!. ఎందుకనగా ఒక సందర్భములో నేను తల్హా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశంలో కూర్చొనగా హుజూర్ (స) ఇలా తెలిపారు: ఓ తల్హా ! నీవు ఒక సందర్భములో సత్యం, న్యాయం కోసం అవమానంను భరించెదవు. ఒక వ్యక్తి నిన్ను హత్య చేయును, కాని అల్లాహ్ తాలా అతడిని నరకంలో పడవేయును. " (ఆయిందా వహీ ఖౌమే ఇజ్జత్ పాయేంగి, జో జాని వ మాలి ...... అన్వారుల్ ఉలూమ్, సంపుటి 21, పుట 149-150).

ఆ తరువాత సఫ్ఫైన్ యుద్ధం జరిగింది. ఈ యుద్ధం హిజ్రి 37వ సంవత్సరములో హజ్రత్ అలీ రజి మరిము హజ్రత్ అమీరే ముఆవియాల మధ్య జరిగింది. సఫ్ఫైన్ సిరియా మరియు ఇరాక్ దేశాల మధ్యలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం పేరు. హజ్రత్ అలీ రజి సైన్యాన్ని తీసుకొని కూఫా నుండి బయలు దేరి సఫ్ఫైన్ ప్రాంతానికి చేరుకోగా, అప్పటికే హజ్రత్ అమీరే ముఆవియా సిరియా సైన్యాన్ని తీసుకొని ఆ ప్రాంతంలోనే గుడారాలు వేసుకొని ఉన్నాడు. అంతేగాకా వారి సైన్యంలో ఒక భాగం ఫిరాత్ ప్రాంతాన్ని కూడ ఆధీన పర్చుకున్నది. ఆ సమయంలో హజ్రత్ అలీ రజి మేము యుద్ధం చేయడానికి రావడం లేదు, కేవలం ముఆవియాతో సంప్రదింపులు జరుపుటకు మాత్రమే వచ్చాము, కాని వారితో చర్చలు ఫలించలేదు అని వారికి నచ్చజెప్పారు. అయినా కూడ సిరియా సైనికులు హజ్రత్ అలీ రజి సైనికులను నదిలోని నీటిని ఉపయోగించకుండా అడ్డుకున్నారు. అందుకు హజ్రత్ అలీ రజి వారిపై దాడి చేయమని తన సైన్యాన్ని ఆదేశించారు. అలా హజ్రత్ అలీ రజి సైన్యం రోమన్ సైన్యాన్ని ఓడించి నది వరకు తమకు అనుకూలముగా మార్గంను ఏర్పర్చుకొనుటలో విజయం సాధించినది. ఆ తరువాత హజ్రత్ అలీ రజి సిరియా సైనికులకు నది నుండి నీరు తీసుకోవడానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. సిరియా ప్రజలు ఆధీనపర్చుకున్నప్పుడు హజ్రత్ అలీ రజి సైన్యాన్ని నదిలో నుండి నీరు తీసుకోకుండా అడ్డుకున్నారు, గాని హజ్రత్ అలీ రజి నదిని ఆధీనపర్చుకున్న తరువాత వారిని నీరు తీసుకోకుండా అడ్డుకోలేదు, పైగా వారికి పూర్తి స్వేచ్ఛను కల్పించారు. ఉస్మాన్ రజి హంతకులను తనకు అప్పగించాలని అమీరే ముఆవియా హజ్రత్ అలీరజిను పదే పదే కోరసాగారు. ఇరుపక్షాల మధ్య మాటమాట పెరిగి యుద్ధంకు పరిస్థితులు దారి తీస్తున్న సమయంలో శాంతి ప్రియులు ఆ పరిస్థితులను అదుపులోకి తీసుకవచ్చారు. ఈ యుద్ధం హిజ్రి 37వ సంవత్సరం సఫర్ మాసంలో ప్రారంభమైనది. యుద్ధం ప్రారంభం కావడానికి ముందు కొన్ని సార్లు చిన్న చిన్న తగాదాలు జరిగాయి కాని ఇరు పక్షాల వారు ఒకవేళ యుద్ధం జరిగినచో ఎదురయ్యే నష్టాలను దృష్టిలో పెట్టుకొని యుద్ధం నుండి వైదొలిగేవారు. సంధి కొరకు అన్ని రకాల మార్గాలను ఎంచుకుంటూ ఇరుపక్షాల వారు నిషేధిత మాసాలలో యుద్ధం చేయకూడదు అంటూ అధికముగా సద్దుమణుగుటకు ప్రయత్నించేవారు. కాని ఈ ప్రయత్నాలు కూడ ఫలించలేదు. మొత్తానికి సఫర్ మాసపు ప్రారంభములో మరల యుద్ధాన్ని గూర్చి ప్రకటన చేశారు. ఎలాంటి ఫలితము వెలువడకుండా చాలా రోజులుగా యుద్ధం జరుగుచున్నందుకు హజ్రత్ అమీరే ముఆవియా అధైర్యానికి గురైయ్యారు. అలాంటి భయంకరమైన పరిస్థితులలో హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ముఆవియాకు ఖుర్‌ఆన్ మజీద్‌లను బల్లెములకు కట్టించి పైకి ఎగరవేయమని సలహా ఇచ్చాడు. ఆ తరువాత ఈ గ్రంథం ప్రకారం తీర్మానించుకుందాం అని ప్రకటన చేయించాడు. మొత్తానికి అమీరే ముఆవియా ఆ విధముగానే అనుసరించాడు, ఫలితముగా హజ్రత్ అలీ రజి సైనికులలో విభేదాలు తలెత్తాయి. వారిలో అధికులు అల్లాహ్ ఆదేశాను సారం తీర్మానించుకుందాం అని వేడుకుంటున్నప్పుడు వారి వేడుకోలును తిరస్కరించ కూడదు అని వాదించసాగారు. ఫలితముగా హజ్రత్ అలీ రజి తమ సైన్యాన్ని వెనుకకు పిలిపించుకున్నారు, అప్పుడు తాత్కాలికముగా యుద్ధం ఆగిపోయింది. హజ్రత్ అలీ రజి సైనికులు అమీరే ముఆవియా సలహాను ఏకాభిప్రాయంతో అంగీకరించారు. అనగా ఇరుపక్షాల వారు ఒక్కొక్కరిని ఎన్నుకొని వారిని ఖుర్‌ఆన్ ఆదేశానుసారం ఈ విషయంలో తుది నిర్ణయానికి చేరుకొనునట్లు చూడాలి అని సూచించారు. చారిత్రక గ్రంథాలు ఈ ఘటనను తహకీమ్ అని నామకరణం చేశాయి. మొత్తానికి సిరియా ప్రజలు అమర్ బిన్ ఆస్‌ను తమ ప్రతినిధిగా ప్రకటించారు. హజ్రత్ అలీ రజి హజ్రత్ అబూ మూసా అష్రీ రజిని తమ ప్రతినిధిగా ప్రకటించారు. ఒప్పంద పత్రముపై సంతకాలు చేసుకున్న తరువాత ఇరు సైన్యాలు వెనుకకు తిరిగి వెళ్ళిపోయాయి. ఇది కూడ ఇబ్నే అసీర్‌కు చెందిన చారిత్రాత్మక ఆధారం.

(అల్ కామిల్ ఫి త్తారీఖ్ ఇబ్నుల్ కసీర్, సంపుటి 3, పుట 161-201, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003) (లుఘతుల్ హదీస్, సంపుటి 2, పుట 608, అనుబంధ పదం సఫ్ఫైన్)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను గూర్చి ఈ విధముగా వ్రాసారు:

"ఈ యుద్ధంలో ముఆవియా సైనికులు తమ తెలివిని ప్రదర్శిస్తూ ఖుర్ఆన్ మజీద్‌ను తమ బల్లెములపై పైకి లేపారు. ఆపై ఖుర్ఆన్ ఏ తీర్మాణం చేసిన అందుకు మేము సిద్ధముగా ఉంటాము అని ప్రకటించారు. అప్పుడు హజ్రత్ అలీ రజి సైనికులలో చేరిన దుష్టులు మరియు హజ్రత్ ఉస్మాన్ రజి హత్య తరువాత తమను తాము కాపాడుకోవడం కోసం హజ్రత్ అలీ రజి సైన్యంలో చేరిన హజ్రత్ ఉస్మాన్ హంతకులు ఇది చాలా మంచి పద్ధతి, మీరు కూడ ఒకరిని మనవైపు నుండి న్యాయప్రతినిధిగా ఎన్నుకోండి అని పదే పదే సలహాలు ఇచ్చారు. కాని హజ్రత్ అలీ రజి అందుకు అంగీరించలేదు. కాని వారు మరియు వారి మాటలకు ప్రభావితులైన మరి కొందరు బలహీన విశ్వాసులు మీరు కూడ ఒక న్యాయప్రతినిధిని ప్రకటించండి అని పదే పదే ఒత్తిడి తీసుకవచ్చారు. మొత్తానికి అమీరే ముఆవియా సైన్యానికి ప్రతినిధిగా అమర్ బిన్ ఆస్ రజిను ఎన్నుకోబడగా, హజ్రత్ అలీ రజి సైన్యానికి ప్రతినిధిగా హజ్రత్ అబూ మూసా అష్రి రజి నియమించబడ్డారు. ఈ తీర్పు ఘట్టము వాస్తవానికి హజ్రత్ ఉస్మాన్ రజి హంతకుల విషయంలో ఏర్పాటుచేయడం జరిగింది. ఖుర్ఆన్ కరీం ఆదేశానుసారం తీర్మాణించుకుందాం అనునది నిబంధన. హజ్రత్ ఉస్మాన్ రజి హంతకులను ఏమి చేయాలి? అనే విషయంలో ఈ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకొరకే వీరిని నియమించడం జరిగింది. హంతకులను ఏ విధముగా శిక్షించాలి?, హంతకులను ఏ విధముగా బంధించాలి? అనే విషయంలో ఒక నిర్ణయానికి రావడానికి వీరిని నియమించడం జరిగింది. కాని అమర్ బిన్ ఆస్ రజి మరియు హజ్రత్ అబూ మూసా అష్రీ రజి ఇరువురు కలిసి ముందుగా తీసుకున్న నిర్ణయమేమనగా ముందు మనం అమీరే ముఆవియాను, హజ్రత్ అలీ రజిను వారి వారి అధికారంల నుండి తొలిగించాలనే నిర్ణయానికి వచ్చారు. వాస్తవానికి వీరు హజ్రత్ ఉస్మాన్ రజి హంతకులను ఏ విధముగా శిక్షించాలి అనే విషయంలో నియమించబడ్డారు. కాని ఇక్కడ ఎన్నుకోబడిన ఇరు పక్షాల ప్రతినిధులు ఇరువురిని వారి వారి అధికారాల నుండి వైదొలిగించాలని, ఎందుకనగా ఆ ఇరువురు వలనే ముసల్మానులందరు సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆ తరువాత ముసల్మానులకు పూర్తి స్వేచ్ఛను కల్పించినచో వారే స్వతంత్రముగా వారికి నచ్చిన వారిని ఖలీఫాగా ఎన్నుకుంటారు అనే అభిప్రాయంతో ఆ ఇరువురు ఈ నిర్ణయానికి వచ్చారు. నిజానికి వారు ఈ విషయం కొరకు ఎన్నుకోబడలేదు. ఇలా ఆ ఇరువురు ప్రతినిధులు ఆలోచించి తప్పుడు విధానంను అనుసరించారు. ఎందుకనగా వారు ఈ విషయం కొరకు ఎన్నుకోబడలేదు. మొత్తానికి వారు ఈ తీర్మాణాన్ని వినిపించుటకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ తరువాత అమర్ బిన్ ఆస్ రజి హజ్రత్ అబూ మూసా అష్రీ రజితో ముందుగా మీరు మీ అభిప్రాయాన్ని ప్రకటించండి, ఆ తరువాత నేను నా అభిప్రాయాన్ని ప్రకటిస్తాను అని విన్నవించుకోగా, హజ్రత్ అబూ మూసా అష్రీ రజి సభికుల ముందు నిలబడి హజ్రత్ అలీరజిను ఖిలాఫత్ నుండి వైదొలిగిస్తున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత అమర్ బిన్ ఆస్ రజి నిలబడి ఇలా అన్నారు: అబూ మూసా రజి హజ్రత్ అలీ రజిను ఖిలాఫత్ నుండి తొలిగించారు, ఈ తీర్పును నేను కూడ ఏకీభవిస్తున్నాను, నేను కూడ హజ్రత్ అలీను రజి ఖిలాఫత్ నుండి తోలిగిస్తున్నట్లుగా ప్రకటిస్తున్నాను, కాని నేను అమీరే ముఆవియాను మాత్రం వారి పదవి నుండి తొలిగించడం లేదు, వారు వారి పదవిపై యదావిధిగా కొనసాగుతారు అని ప్రకటించారు (హజ్రత్ అమర్ బిన్ ఆస్ స్వయముగా ఒక పుణ్యాత్ముడు, కాని ఆ సమయంలో......... హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు:.............వారు ఇలా ఎందుకు చేశారు అనే అంశంను గూర్చి నేను ఇక్కడ చర్చిండం లేదు.) వారు ధార్మికులై అయినను ఏ విధముగా వారు సిరియా ప్రజల అభిప్రాయము ప్రకారం నడుచుకున్నారు? లేదా ఇలా ఎందుకు చేశారు ?అనేది వేరొక అంశం. అందుకే నేను ఆ విషయంను చర్చించడం లేదు. మొత్తానికి వారిది తప్పుడు తీర్పు. నియమితులైన ఈ మధ్యవర్తులు అలీ రజి పక్షమున కాకుండా ముఆవియహ్ పక్షమున తీర్పు వెల్లడించారు, కావున ఇదే సబబని హజ్రత్ ముఆవియహ్ సహచరులు ప్రకటించడం మొదలు పెట్టిరి. కాని ఈ తీర్పును ఒప్పుకొనుటకు హజ్రత్ అలీ రజి నిరాకరించి ఇట్లనిరి. మధ్యవర్తులు ఈ విషయము కొరకు నియమించబడలేదు, వారి తీర్పు కూడ పవిత్ర ఖుర్ఆన్ ఆధారంగా లేదు. హజ్రత్ అలీ రజికు తోడుగా వున్న దాంబిక స్వభావికులు అప్పుడు మధ్యవర్తులను నియమించాలని పట్టుబట్టి, ఇప్పుడు అలాంటప్పుడు మధ్యవర్తులను ఎందుకు నియమించారని, ధార్మిక విషయములలో ఎవరిని మధ్యవర్తులుగా నియమించరాదని అల్లర్లకు పాల్పడ్డారు. హజ్రత్ అలీ రజి ఇట్లు సమాధానమిచ్చారు మొదటి విషయమేమనగా వారు పవిత్ర ఖుర్ఆన్ ఆధారంగా తీర్పు వెల్లడిస్తారని మొదట నిబంధన విధించబడెను. కాని వారు దానిని పాటించలేదు. వారు పవిత్ర ఖుర్ఆన్ ఆధారంగా తీర్పు వెల్లడించలేదు. రెండవ విషయమేమనగా మీ మొండి వైఖరి వలన మధ్యవర్తులు నియమించబడ్డారు. ఇప్పుడు మీరే నేనెందుకు మధ్యవర్తులను నియమించానని అంటున్నారు. వారిట్లు చర్చించిరి. మేము పొరపాటే చేశాము. మేము మీకు చెప్పిన విషయము కూడ తప్పే. కాని మీరెందుకు నమ్మారనే ప్రశ్న ఇచట ఉత్పన్నమగుతున్నది. తిరుగుబాటు దారులు ఇట్లనిరి. కావున ఇప్పుడు పాపము చేశాము, మీరు కూడ పాపమునకు గురైరి. కనుక ఇద్దరం సమానమే. మేము కూడ తప్పుకు పాల్పడ్డాము మీరు కూడ తప్పుకు పాల్పడ్డారు. ఫలితముగా మేము మాత్రం మా పొరపాటు నుండి పశ్చత్తాప పడ్డాము. కావున ఇప్పుడు మీరు కూడ పశ్చత్తాపము వ్యక్తపరచుట అనివార్యము. మీరు చేసినది సైతం తప్పు అని మీరు అంగీకరించండి. దీనితో వారి ఉద్దేశమేమనగా హజ్రత్ అలీ రజి నిరాకరించినచో వారి బైఅత్ నుండి బయటికి వెళ్ళిపోదాం. కాని వారు తమ తప్పును అంగీకరించినచో మీరు ఇస్లాంనకు విరుద్ధంగా పని చేసినందున మేము మీ బైఅత్‌లో వుండలేమని చెప్పవచ్చునని భావించారు. మీరు ఇస్లాంకు విరుద్ధమైన పని చేసినందున మేము మీ బైఅత్ చేయలేమని చెప్పి హజ్రత్ అలీ రజి బైఅత్ నుండి బయటికి వెళ్ళిపోయేవారు. కాని వారు తమ తప్పును ఒప్పుకొని నేను పశ్చత్తాపము కోరుతున్నాని అన్నచో కూడ వారి ఖిలాఫత్ రద్దయ్యేది. ఎందుకనగా ఇంత పెద్ద పాపమునకు పాల్పడిన వ్యక్తి ఖలీఫా ఎలా కాగలడు అని వాదించేవారు. హజ్రత్ అలీ రజి ఈ మాటలను విన్నప్పుడు నేను ఎలాంటి పొరపాటుకు పాల్పడలేదని నచ్చజెప్పారు. నేను ఏ విషయములో మధ్యవర్తిని నియమించితినో ఆ విషయములో ఇస్లాం శాసనము ప్రకారము మధ్యవర్తిని నియమించుట శాసనమునకు విరుద్ధము కాదు. మధ్యవర్తులు పవిత్ర ఖుర్ఆన్, హదీసుకు అనుగుణంగా తీర్పు వెళ్ళడించినచో నేను ఒప్పుకుంటాను లేనిచో నేను ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోనని మధ్యవర్తులను నియమించేటప్పుడు నేను స్పష్టముగా నిబంధన విధించి వుంటిని. కావున వారు ఈ నిబంధనను పాటించనందున, ఏ లక్ష్యము కొరకు వారు నియమించబడ్డారో వారు ఆ లక్ష్యమును దృష్టియందుంచుకోలేదు. అందుకే వారి తీర్పు నా కొరకు అంతిమ నిదర్శనము కాదు అని తేల్చి చెప్పారు. కాని వారు ఈ కారణమును అంగీకరించ లేదు. బైఅత్ నుండి బయటికి వెళ్ళిపోయారు. ఇటువంటివారు ఖవారిజ్ అనబడిరి. అనివార్య విధేయతకు అర్హుడైన ఖలీఫా ఎవరు లేరు, అధిక ముస్లిముల తీర్పు మేరకు ఆచరించవలెను అనే అభిప్రాయమును వారు వ్యక్తపరిచారు. అనివార్య విధేయతకు అర్హుడైన ఖలీఫా నియామకం దైవ ఆదేశము లా హుక్మ ఇల్లా లిల్లాహి నకు విరుద్ధమగునని వారు అభిప్రాయపడిరి.

(ఖిలాఫతే రాషిద, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 15, పుట 486-488).

నెహెర్వాన్ యుద్ధము హిజ్రి 38వ సం॥లో సంభవించినది. బఘ్దాద్ మరియు వాస్తాకు మధ్యన నెహెర్వాన్ వున్నది. ఈ ప్రాంతములో హజ్రత్ అలీ రజి, ఖవారిజ్‌లకు మధ్య యుద్ధము సంభవించినది.

(ముఅజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 375, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

ఇబ్నె అసీర్ యుద్ధ చరిత్రలో ఇట్లు వ్రాసి వుంది. సిఫ్ఫీన్ యుద్ధ తీర్పు కొరకు హజ్రత్ అలీ వైపున హజ్రత్ అబూ మూసా అష్రీ రజి, అమీర్ ముఆవియహ్ వైపున హజ్రత్ అమర్ బిన్ ఆస్ మధ్యవర్తులుగా నియమించబడ్డారు. చరిత్రలో ఈ సంఘటనను తహ్‌కీమ్ అంటారు. తహ్‌కీమ్ విషయంలో హజ్రత్ అలీ రజితో వారి సైన్యములోని ఒక వర్గము విభేధించినది. తిరుగుబాటుకు పాల్పడుతు ఖవారిజ్ అనబడ్డారు. ఈ ఖవారిజ్‌లు తహ్‌కీమ్‌ను పాపమని నిర్ధారిస్తు పశ్చత్తాపమునకు పాల్పడుతూ ఖిలాఫత్ నుండి తప్పుకోవాలని అడిగిరి. కావున వారు స్పష్టముగా నిరాకరించిరి. అమీర్ ముఆవియహ్‌ను హజ్రత్ అలీ రజి నిరాకరించిన కారణము ఇంతకు ముందే తెలుపబడినది. అమీర్ ముఆవియహ్‌కు వ్యతిరేకంగా మరల హజ్రత్ అలీ రజి సిరియా వైపు వెళ్ళుటకు సన్నాహాలు చేస్తుండగా ఖవారిజ్‌లు అశాంతి కార్యకలాపాలు మొదలు పెట్టిరి. అబ్దుల్లాహ్ బిన్ వహబ్‌ను వారు ఇమామ్‌గా

నియమించుకొని కూఫా నుండి నెహెర్వాన్ వైపు వెళ్ళిపోయిరి. బస్రాలో ఖవారిజ్‌లు తమ సమూహమును ప్రోగు చేసుకొనిరి. అనంతరం నెహెర్వాన్‌లో అబ్దుల్లాహ్ బిన్ వహబ్ సైన్యముతో కలిసి పోయిరి. హజ్రత్ అలీ రజి పక్షమున మాట్లాడినందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరులు అబ్దుల్లాహ్ బిన్ ఖబ్బాబ్‌ను వారు హత్య చేసిరి. గర్భముతో వున్న వారి సతీమణి కడుపును చీరి అతి కిరాతకంగా ఆమెను హత్య చేసిరి. తై తెగకు చెందిన మరో ముగ్గురు మహిళలను హతమామార్చిరి. ఈ పరిస్థితులు హజ్రత్ అలీకి తెలిసినప్పుడు పరిశీలన కొరకు వారు హారిస్ బిన్ ముర్రాహ్‌ను పంపిరి. దూతగా వారు ఖవారిజ్ వద్దకు చేరుకున్నప్పుడు వారు ఆ దూతను కూడ హతమార్చిరి. ఈ పరిస్థితులను చూచిన తర్వాత హజ్రత్ అలీ సిరియా వెళ్ళే సంకల్పమును విరమించుకొని సుమారు 65 వేల సైనికులతో ఖవారిజ్‌లను ఎదురించుటకు సన్నాహాలు చేసుకొని బయలు దేరారు. వారు నెహెర్వాన్ చేరుకొని ఖవారిజ్‌లను సంధికి పిలిచిరి. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారికి పతాకము ఇచ్చి, వారి పతాక నీడన చేరిన వారితో యుద్ధము చేయబడదని ప్రకటించిరి. ఈ ప్రకటన విన్న తర్వాత నాలుగు వేల ఖవారిజ్‌లలోని వంద మంది హజ్రత్ అలీ రజి పక్షమున చేరిరి. ఇంకా పెద్ద సంఖ్యలో ఖవారిజ్‌లు కూఫాకు తిరిగి వెళ్ళిపోయిరి. కేవలం ఒక వెయ్యి ఎనమిది వందల మంది ఖవారిజ్‌లు అబ్దుల్లాహ్ బిన్ వహబ్ నాయకత్వములో యుద్ధమునకు ముందుకు వచ్చిరి. హజ్రత్ అలీతో వున్న 65 వేల సైన్యముతో యుద్ధము జరిగినది. ఫలితముగా ఖవారిజ్‌లందరు హతమైరి. ఒక కథనము ప్రకారము ఖవారిజ్‌లోని అతి కొద్ది మంది అనగా 10 మంది కంటే తక్కువ ప్రజలు ప్రాణాలను దక్కించుకొనిరి. హజ్రత్ అలీ రజి సైన్యములోని ఏడుగురు మంది అమరులైనారు.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్ ఇబ్నుల్ అసీర్, సంపుటి 3, పుట 212-223, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003) (తారీఖుల్ మస్‌వూద్, భాగం 2, పుట 342, నఫీస్ అకాడమీ అస్ట్రేచన్ రోడ్ కరాచినవంబర్ 1985).

హజ్రత్ అమ్రహ్ బిన్తె అబ్దుర్రహ్మాన్ రజి ఇట్లు తెలిపిరి. హజ్రత్ అలీ రజి బస్రా వైపు వెళ్లుటకు బయలుదేరినప్పుడు వీడ్కోలు భేటి కొరకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సతీమణి హజ్రత్ ఉమ్మె సల్మా రజి వద్దకు వచ్చారు. అప్పుడు వారు హజ్రత్ అలీ రజితో ఇట్లనిరి. మీరు అల్లాహ్ తఆలా సంరక్షణలో వెళ్ళుదురు గాక! అల్లాహ్ ప్రమాణముగా! మీరు సత్యముపై వున్నారు, సత్యము మీ వెంట వుంది. ఇంట్లో వుండాలని మమ్ములను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. అల్లాహ్, అతని ప్రవక్త అవిధేయత భయము లేకున్నచో నేను మీ వెంట వెళ్ళే దానిని. అల్లాహ్ ప్రమాణముగా నేను నా కుమారుడైన ఉమర్‌ను మీ వెంట పంపుతున్నాను. అతడు నా దృష్టిలో అన్నికాలుగా ఉత్తముడు అనగా నాకు నా ప్రాణము కంటే ప్రియమైనవాడు.

(అల్ ముస్తద్రీకుల్ అలా సహి అయిన్, సంపుటి 3, పుట 129, కితాబు మఅరుఫతుస్సహాబ, జికర్ ఇస్లాం అమీరుల్ మోమినీన్ అలీ, హదీస్ సంఖ్య 4611, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

ఇంకా ఈ ప్రస్తావన కొనసాగుతుంది. తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

నేడు కూడ నేను పాకిస్తాన్, అల్‌జజాయిర్ (దీవుల) అహ్మదీయుల కొరకు దుఆ చేయాలని సూచించదలచితిని. అల్‌జజాయిర్ నుండి ఒక శుభవార్త అందినది. గత రెండు మూడు రోజులలో రెండు వేర్వేరు న్యాయస్థానములు చాలా అహ్మదీయులను అసత్య ఆరోపణల నుండి నిర్దోషులని ప్రకటించాయి. అల్లాహ్ తఆలా ఆయా న్యాయ స్వభావాము గల న్యాయమూర్తులకు ప్రతిఫలము నొసంగుగాక! అసత్య వాజ్యములు అహ్మదీయులపై మోపబడుతున్న విషయములలో మిగతా నిర్వాహకులు, న్యాయ వ్యవస్థను కూడ న్యాయముతో పని చేయుటకు అనుగ్రహించు గాక!

పాకిస్తాన్‌లోని కొందరు అధికారులు, న్యాయమూర్తులు న్యాయము నుండి దూరమగుతున్నారు. తమ అధికారాలను అక్రమంగా వినియోగిస్తున్నారు. తమ మనసులోని కోపము, అనూయాను తీసివేసి విషయములను పరిశీలించుటకు అల్లాహ్ తఆలా వారిని కూడ అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా దృష్టిలో ఎవరి సవరణ నిర్ణయించబడి లేదో వారిని అల్లాహ్ త్వరగా శిక్షించుగాక! తద్వారా అహ్మదీయుల కొరకు పాకిస్తాన్‌లో కూడ శాంతి, సుఖములను కలిగించుగాక! పాకిస్తాన్ ఆధారిత అహ్మదీయులు, పాకిస్తాన్‌లో వుంటున్న అహ్మదీయులు ప్రత్యేకంగా నవాఫిల్, దుఆలపై అధిక దృష్టి సారించవలెను. ఈ దుఆలలో **రబ్బి కుల్లి షైఇన్ ఖాదిముక రబ్బి ఫహ్‌ఫజ్నీ వన్సుర్నీ వర్హమ్నీ** ని బాగా చదవండి. ఇంకా **అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిమ్ వ నవూజుబిక మిన్ షురూరిహిమ్** ను కూడ బాగా చదవండి. ఇస్తిఘ్ఫార్ వైపు కూడ చాలా శ్రద్ధ వహించండి. దురూద్ వైపు కూడ దృష్టి సారించండి. ప్రస్తుతం వీటి అవసరం ఎంతో వుంది. నేను చెప్పినట్లు నవాఫిల్ కూడ సలుపండి. అల్లాహ్ తఆలా వీరిని అనుగ్రహించును కూడ, అక్కడి పరిస్థితులను త్వరగా చక్కదిద్దుగాక!

నేడు కూడ నేను కొన్ని అంత్యక్రియ ప్రార్థనలు చదివిస్తాను. వీటిలో మొదటిది గౌ॥ హుందహ్ అబ్బాస్ గారిది. వీరు గౌ॥ అబ్బాస్ బిన్ అబ్దుల్ ఖాదిర్ ఖైర్‌పూర్ అమరుని భార్య. 29 డిసంబర్ తేదీన 91 సం॥ల వయసులో సహజ మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా అలైహి రాజివూన్. వీరి తండ్రి డా॥ ముహమ్మద్ ఇబ్రాహీమ్ గారు కింగ్ ఎడ్వర్డ్ మెడికల్ కాలెజ్‌లో చదువుకుంటున్నప్పుడు 1926 సం॥లో తమ అహ్మదీ తోటి విధ్యార్థితో ప్రభావితమై తమ భార్యతో కలిసి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ హస్తమున బైఅత్ చేసి అహ్మదియ్యత్ స్వీకరించు అనుగ్రహము పొందిరి. మే 1951 లో లాహోర్‌లో ఈ హుందహ్ గారి వివాహము ప్రొ॥ అబ్బాస్ బిన్ అబ్దుల్ ఖాదిర్ గారితో జరిగినది. (వీరి భర్త) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ మౌలానా అబ్దుల్ మాజిద్ గారి మనుమలు, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు సతీమని హజ్రత్ సయ్యదహ్ సారహ్ బేగం గారి పెద్ద సోదరులైన ప్రొ॥ అబ్దుల్ ఖాదిర్ గారి కుమారులు. 1974 సం॥లో వీరి భర్త ప్రొ॥ అబ్దుల్ ఖాదిర్ గారిని ఖైర్‌పూర్‌లో అమరులుగా మార్చబడెను. అప్పుడు వారు చాలా సహనముతో వ్యవహరించిరి. ఎలాంటి అధైర్యమును ప్రదర్శించ లేదు. అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు రాజి పడిరి. వీరి భర్త అమరులైనప్పుడు వీరి జమాఅతేతర చిన్నమ్మ వరుస సోదరుడు ఉత్తరములో వారికిట్లు వ్రాసెను. అబ్బాస్ చాలా మంచి వ్యక్తులు. వారు సన్మార్గముపై మృతి చెందినచో బాగుండెడిది. బదులుగా హుందహ్ గారిట్లు సమాధానమిచ్చిరి. ఏ మార్గముపై నా భర్త ప్రాణాలు కోల్పోయారో అది సన్మార్గమని నేను గర్వ పడుతున్నాను.

వీరి అనగా హుందహ్ గారి పాఠశాల కాలపు ఒక దగ్గరి స్నేహితురాలు షఫీఖహ్ గారుండిరి. ఆమె దైవికముగా తర్వాత పాకిస్తాన్ జనరల్ జియావుల్ హఖ్ భార్య అయిరి. తమ భర్త అధ్యక్షుడైన తర్వాత వారొకసారి అనగా జియావుల్ హఖ్ భార్య అందరు నన్ను కలవడానికి వస్తున్నారు. కాని హుందహ్ రావడం లేదని అనెను. హుందహ్ గారికి ఈ విషయము తెలియగా ఆమె ఇట్లనిరి. నా ప్రియమైన ఇమామ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో, వారి జమాఅత్‌తో శత్రుత్వము పెట్టుకున్న వ్యక్తి భార్యతో కలవడానికి నేనెన్నడు ఇష్టపడదు. అనంతరం వారు ఆమెతో ఎప్పుడు భేటి కాలేదు. వారు అనేక విశిష్టతలు కలిగి వుండిరి. చాలా పరిశుభ్రతను పాటించేవారు, నియమ నిబంధనలకు అలవాటు పడిరి. ఎంతో వినమ్రురాలు, మంచి మహిళగా వుండిరి. నమాజ్, ఉపవాసము కొరకు ఎల్లప్పుడు తగిన ఏర్పాట్లు చేసుకునేవారు. పిల్లలకు కూడ ఈ అలవాటు చేయించిరి. చందాలు త్వరగా చెల్లించేవారు. దాతృత్వములో ఎల్లప్పుడు ముందుండేవారు. రమజాన్ నెలలో తమ ఇంట్లో చాలా మందిని పిలిపించి ఇఫ్తార్ కొరకు ప్రతి రోజు ఏర్పాట్లు చేసేవారు. ఖిలాఫత్ పట్ల అంతులేని సంబంధము, ప్రేమ, అభిమానము కలిగి వుండిరి. స్వదస్తూరితో క్రమం తప్పకుండా లేఖలు వ్రాసేవారు. అధికంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠించేవారు. జమాఅత్ ఇతర పుస్తకములు, అల్‌ఫజల్ చివరి వరకు చదువుతుండిరి. 2006వ సం॥లో వారి చిన్న కుమార్తె డా॥ ఆమిరహ్ ట్రాఫిక్ ప్రమాదములో ఇద్దరు పిల్లలతో సహా మృతి చెందెను. ఈ బాధను చాలా ధైర్యముతో భరించిరి. తద్వారా ఓర్పునకు ఒక ఆదర్శముగా నిలిచిరి. వారి అనేక ప్రాముఖ్యతల వలన బంధు మిత్రులందరు వారిని అభిమానించేవారు. అహ్మదీయులు కాని బంధువులు కూడ వారిని ఎంతగానో ఆదరించేవారు. వారి జ్ఞాపకార్థం ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. వీరు ప్రస్తుతం అమెరికా, కెనడా, నార్వేలో నివాసముంటున్నారు. వారి సంతానము తరతరాలుగా వారి సత్కార్యములను కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! మృతురాలి స్థాయి అంతస్థులను పెంచుగాక!

మరో జనాజ రిజ్వాన్ సయీద్ నయీమీ ఇరాఖ్ నివాసులది. నవంబర్ 13వ తేదీన 70 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా అలైహి రాజివూన్. వీరి కుమారులు ముస్తఫా నయీమీ గారిట్లు వ్రాసిరి. నా తండ్రి గారు దివ్య స్వప్నములో తమను తాము హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ వద్ద చూసిరి. వారు తండ్రి గారికి బూట్లు బహుకరించిరి.

సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ బూట్లు ధరించుటకు నా స్థాయి అంతస్థు తగదని వాటిని తీసుకొనుటకు తండ్రి గారు నిరాకరించిరి. కాని సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ పట్టుబట్టగా తండ్రి గారు ధరించారు. అనంతరం మరొక వ్యక్తి వైపు సంజ్ఞ చేస్తూ వారిలో చేరిపోవాలని తండ్రి గారిని సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ  ఆదేశించారు. తర్వాత రిజ్వాన్ అమీనీ గారికి దివ్య స్వప్నములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించుకునే అదృష్టము సైతం లభించినది. ఇందులో వారి స్వచ్ఛమైన సేవకుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ గురించి సంజ్ఞ వుండెను. రెండవ దివ్య స్వప్నములో ఏ వ్యక్తిని చూపుతు అతని పక్షములో చేరాలని షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ సూచించిరో ఆ వ్యక్తి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్, వారి జమాఅత్ కావచ్చును. ఇలా వారు 2012వ సం॥లో బైఅత్ చేసిరి. వీరు చాలా పుణ్యులు, తమ బంధువులు, పేదలకు సహాయము చేసేవారు. ప్రచారము పట్ల చాలా ఆసక్తి కలిగి వుండిరి. అనారోగ్యము, ప్రజల వ్యతిరేకతను భేఖాతరు చేస్తూ తమ ప్రాంతములో ప్రచారము చేసేవారు. బైఅత్ చేసి జమాఅత్‌లో ప్రవేశించాలని తమ వంశస్తులకు సదా నచ్చచెప్పేవారు. వారి కుమారులు, భార్య, బావమరిది బైఅత్ చేసిరి. అల్లాహ్ తఆలా వారికి స్థిరత్వము ప్రసాదించుగాక! మృతుని సత్కార్యములను కొనసాగించుటకు వారిని అల్లాహ్ తఆలా అనుగ్రహించు గాక! మృతుని స్థాయి అంతస్థులను పెంచుగాక!

మరో జనాజ గౌ॥ మలిక్ అలీ ముహమ్మద్ హిజ్కహ్ జిల్లా సర్‌గోధా గారిది. వీరు ముహమ్మద్ అఫ్జల్ జఫర్ మురబ్బి జమాఅత్ కీన్యా గారి తండ్రి. ఆగస్టు 20వ తేదీన 90 సం॥ల వయసులో మృతి చెందారు. పేదల పెన్నిధి, సహనము, కృతజ్ఞత, బంధువులతో కలిసి మెలిసి వుండేవారు. మంచి సత్యమూర్తులైన వ్యక్తులు. ప్రతి రోజు పవిత్ర ఖుర్‌ఆన్ పఠించేవారు. అనేక పిల్లలకు పవిత్ర ఖుర్‌ఆన్ చదివించే అనుగ్రహము వారికి లభించినది. వీరి జ్ఞాపకార్థం ముగ్గురు కుమారులు, పదకొండు మంది మనుమలు, మనుమరాళు ళ్ళ వున్నారు. నేనింతకు ముందు చెప్పినట్లు ముహమ్మద్ అఫ్జల్ గారు మురబ్బి జమాఅత్ కీన్యా వీరి కుమారులు ప్రచార మైదనములో అనగా ప్రస్తుతం అక్కడ కీన్యాలో వున్నందున తమ తండ్రి అంత్యక్రియ ప్రార్థన, సమాధి కార్యక్రమములో పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తఆలా వారికి సహనము, ఓర్పు ప్రసాదించుగాక! మృతునితో అల్లాహ్ తఆలా క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక!

మరో జనాజ ఇహ్‌సాన్ అహ్మద్ లాహోర్ గారిది. వీరు షఫ్ఖత్ మహ్‌మూద్ గారి కుమారులు.  జూలై 27వ తేదీన 35 సం॥ల వయసులో కరోనా మమహ్మారి బారిన పడి మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ అజ్మల్ ఆఫ్ గోలేకి జిల్లా గుజ్రాత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనుమలు. ఇర్షాద్ అహ్మద్ గూజ్రాన్‌వాలా గారి కుమార్తె కుమారులు. గత రెండు సంవత్సరములు రచనా టౌన్ లాహోర్‌లో సదర్ జమాఅత్‌గా సేవలందించు అనుగ్రహము పొందిరి. ఇంతేగాక ఢిల్లీ గేట్ అమారత్‌లో సెక్రటరి నౌ ముబాయీన్‌గా సేవలందించు అనుగ్రహము కూడ పొందిరి. ప్రచారము పట్ల అమితాసక్తి కలిగి వుండిరి. ఎనిమిది మందిని బైఅత్ చేయించిన సత్కారము కూడ దైవానుగ్రహముతో వీరికి లభించినది. వీరి జ్ఞాపకార్థం భార్యతో పాటు ఇద్దరు కుమారులు అనగా చి॥ ఇహ్‌సాన్ అహ్మద్ మస్రూర్ వయసు 6 సం॥లు, చి॥ ముబీన్ అహ్మద్ తాహిర్ వయసు 3 సం॥లు, ఒక కుమార్తె చి॥ సాయిరహ్ అహ్మద్‌తో పాటు తల్లిదండ్రులు, ముగ్గురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు వున్నారు. అల్లాహ్ తఆలా వీరందరికి సహనము, ఓర్పు ప్రసాదించుగాక! పిల్లలకు అల్లాహ్ స్వయముగా పోషకుడగు గాక! వారి పుణ్యములను వీరు కొనసాగింతురు గాక! మృతుని క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక!

మరో అంత్యక్రియ ప్రార్థన గౌ॥ రియాజుద్దీన్ షంస్ గారిది. వీరు మౌలానా జలాలుద్దీన్ షంస్ గారి చిన్న కుమారులు. మే 27వ తేదీన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.  మృతుని వంశ పరిచయమేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హజ్రత్ మియాఁ ముహమ్మద్ సిద్ధీఖ్ గారి ముని మనుమడు, హజ్రత్ మియాఁ ఇమాముద్దీన్ సేఖ్వానీ గారి మనుమమడు, హజ్రత్ ఖ్వాజా ఉబైదుల్లాహ్ గారి మనుమడు. హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్ గారి కుమారులు. వీరందరు అనుచరులే. మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారులున్నారు. అల్లాహ్ తఆలా వీరికి, వీరి పిల్లలకు సహనము, ఓర్పు ప్రసాదించు గాక! వీరి భార్య ఇంతకు ముందే మృతి చెందారు. మృతునితో అల్లాహ్ తఆలా క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! వీరి సోదరులు మునీరుద్దీన్ షంస్ ఇట్లనిరి. మృతులు చాలా విశిష్టతలు కలిగి వుండిరి. నమాజులకు కట్టుబడి వుండిరి. ఎల్లప్పుడు పిల్లలకు కూడ నమాజ్ గురించి సూచించేవారు. ఖిలాఫత్ పట్ల అమితాభిమానము కలిగి వుండిరి. ఇంట్లో కూడ ఎల్లప్పుడు ఖిలాఫత్ గురించే సంభాషించుకునే వారు. ఇక్కడ వ్యాధికి గురైనప్పుడు రెండు సంవత్సరముల క్రితం నన్ను కలిసేందుకు ఇక్కడికి వచ్చిరి. అనారోగ్యముతో వున్నను చాలా ఓర్పు, ఉత్సాహము, సహనముతో మాట్లాడుచుండిరి. తమ గురించి ఎలాంటి వ్యాకులత లేకుండెను. తమ సంతానము గురించి ఆందోళన వుండెను. ప్రతి స్థితిలో చిరునవ్వుతో వుండేవారని, ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి వుండేవారని, సుఖ దుఃఖాలలో సహకరించుట వారి నైజమని ప్రతి ఒక్కరు వారి గురించి చెప్పుకునేవారు. మృతునితో అల్లాహ్ తఆలా క్షమాగుణము, కారుణ్యముతో వ్యవహరించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక!

--- ఖుత్బా సానియా ---

అల్లాహ్ వైపు నుండి వచ్చిన అవతార పురుషులందరు హేళన చేయబడుదురనే దేవుని వాగ్దానం ఒకవేళ సత్యమైనచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ హేళన చేయబడడం కూడ తప్పని సరియే అగును. ఈ కోణంలో చూసినచో మసీహ్ మౌవూద్ యొక్క వ్యతిరేకత వారి సత్యతకు ఒక నిదర్శనమే అవుతుంది కాని అసత్యంనకు కాదు. ఉలమాలు మరియు మౌల్వీలలో ఎవరైతే ప్రత్యేకముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను వ్యతిరేకించారో వారందరు చాలా దురదృష్టవంతులు. వారు కూడ మార్గ భ్రష్టులైనారు, సమాజాన్ని కూడ తప్పు ద్రోవ పట్టించారు. పవిత్ర ఖుర్‌ఆన్ దృష్ట్యా మరియమ్మ కుమారుడైన ఏసు మరణించెను. పవిత్ర ఖుర్‌ఆన్ సిద్ధాంతం ప్రకారమే మరణించిన వ్యక్తి మరల ప్రపంచమునకు తిరిగి రాలేడు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ మసీహ్‌ను గూర్చి భవిష్యవాణి చేసినారో వారిని గూర్చి ఈ విధముగా తెల్పిరి. వారు మీలో నుండే వచ్చును. అనగా ముహమ్మదియ్య సమాజంలో నుండే ఆవిర్భవించును. కాని ముసల్మానులు మాత్రం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహాదీస్‌లకు భిన్నమైన మరియు తప్పు ద్రోవ పట్టించు ఒక సిద్ధాంతాన్ని ఎంచుకున్నారు. అదేమనగా, రెండు వేల సంవత్సరాల క్రితం ఇస్రాయిల్ సంతతి కోసం ప్రవక్తగా అవతరించిన మరియమ్మ కుమారుడు నేటి వరకు ఆకాశంపై సజీవంగా ఉన్నాడని, వారే మరల ఈ ప్రపంచానికి వచ్చెదరని ఎదురుచూస్తున్నారు. చివరికి ఎప్పుడు అవతరిస్తాడు? అనేది కూడ వారికి సరిగా తెలియదు. ఎందుకనగా వాస్తవానికి వారు మరణించిరి. కాని ముస్లిం సమాజంపై  దయతలుస్తూ, కరుణిస్తూ అల్లాహ్ తాలా ఏ మసీహ్‌నైతే  అవతరింప జేసెనో ఆ మసీహ్ అనగా సయ్యద్నా మిర్జా గులాం అహ్మద్  ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దియే మౌవూద్ ను వ్యతిరేకిస్తున్నారు.

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(2వ పేజి తరువాత)

(10) ప్రజలు నమ్మకాన్ని కల్గిన విషయాలను పవిత్ర ఖుర్ఆన్ రద్దు చేస్తుంది, ప్రజల ఆలోచనలకు అందని విషయాలను వివరిస్తుందని ప్రజలు తమ అభిప్రాయమును కల్గి యుండిరి. వారి ఈ చెడు అభిప్రాయమును కూడ వారు అలైహిస్సలాం దూరం చేసిరి. అంతేగాకా పవిత్ర ఖురాన్ ఒక్కటే దేవుని కార్యములను, మానవ స్వభావంను గూర్చి చాలా విపులీకరంగా వివరిస్తుందని, వాటి ప్రాముఖ్యతను వెల్లడిస్తుందని తెల్పిరి. అంతేగాకా దైవ గ్రంథములో పేర్కొనబడిన విషయాలు మానవుని స్వభావంలో ఆది నుండే ఉన్నాయని కూడ ఆధారాలతో నిరూపించిరి. కావున పవిత్ర ఖుర్ఆన్ వివేకవంతమైన విషయాలను ఖండిస్తుందనేది అవాస్తవము. దేవుని వాక్యములు, దేవుని కర్మలు ఏనాడు భిన్నముగా ఉండవు.

(11) పవిత్ర ఖుర్ఆన్‌ను విశ్లేషించడంలో చాలా వరకు పొరపాట్లు చేసిరి. వారు విశ్లేషించుటకు ఏర్పాటు చేసుకున్న నిబంధనలు ఊహకందని రీతిలో గలవు.

(12) పవిత్ర ఖుర్ఆన్ హదీసులపై ఆధారడి యున్నదని ప్రజలు ఒక తప్పుడు నమ్మకాన్ని కల్గి యుండిరి. అంతేగాకా హదీసులు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను రద్దు చేయగలవని కూడ విశ్వాసాన్ని కల్గి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ తప్పిదమును వారు ఇలా దూరం చేసిరి: "పవిత్ర ఖుర్ఆన్ న్యాయధికారి. హదీసులు ఖుర్ఆన్‌కు అనుగుణముగా ఉండును. పవిత్ర ఖుర్ఆన్‌కు అనుకూలంగా ఉన్న హదీసులనే మేము విశ్వసించెదము. అలా లేనిచో మేము వాటిని అంగీకరించము. అంతేగాకా హదీసులు కూడ సృష్టి ధర్మానికి అనుకూలంగా ఉన్నప్పుడే మేము వాటిని విశ్వసించెదము. ఎందుకనగా దేవుని కర్మలు మరియు అతని వాక్యములలో ఏనాడు విభేదాలు ఉండవు.

(13) పవిత్ర ఖుర్ఆన్‌లో కేవలం పెద్ద పెద్ద విషయాలను గూర్చియే వివరించడం జరిగినది. గుణగణాలు, జీవనశైలినిగూర్చిన సమాజపు విషయాలు ఏమియు ఇందులో లేకుండెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్ఆన్ ఒక సంపూర్ణ గ్రంథమని, అందులో ఆధ్యాత్మికత, ప్రాపంచిక, జీవనశైలి, రాజకీయం, గుణగణాలు అన్నింటిని గూర్చి, ఆధ్యాత్మిక ఎదుగుదలకు కావలసిన మార్గాలన్నియు అందులో ఉన్నాయని, వాటన్నింటిని నేను మీకు చూపెదనని కూడ వారు తెల్పిరి.

(14) పవిత్ర ఖుర్ఆన్‌లో గల బోధనలు కేవలం తాత్కలికమైనవే, అవి నాటి అరబ్బుల స్థితిగతులను ఉద్దేశించి బోధింపబడినవి. కావున నేటి కాలానికి అనుగుణముగా వాటిని మార్చుకోవాలని కొందరు తప్పుడు అభిప్రాయాలను కల్గి యుండిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై ఆలోచనలను అన్నింటిని ఖండించిరి. పైగా పవిత్ర ఖుర్ఆన్‌లో గల బోధనలు సరైనవని, అవి తాత్కాలికము కావని, ఆ గ్రంథము తెలుపే విషయాలు వివిధ సమయాలకు అనుగుణంగా ఆదేశాలుగా భావించవలెనని వారు అలైహిస్సలాం తెల్పిరి.

(15) పవిత్ర ఖుర్ఆన్‌ను కేవలం ఒక శాసన గ్రంథము వలె భావించుచుండిరి. రోజు వారి కార్యక్రమాలకు అనువైనదిగా భావించలేకుండిరి. ఫలితముగా దాని పారాయణం వైపు గాని, లేక దాని అర్ధంను గ్రహించుట వైపు ప్రజలలో శ్రద్ధ తగ్గిపోయినది. అంతేగాకా అందమైన ఒక గుడ్డ సంచిలో పవిత్ర ఖుర్ఆన్‌ను మడిచిపెట్టి జాగ్రతగా దాచుకోవడం. లేదా కేవలం పదాలను మాత్రమే చదువుకొనుచు సంతోషించడం మాత్రమే జరుగుచున్నవి. పవిత్ర ఖుర్ఆన్‌ను బోధించడమే మానివేసిరి. చివరికి ఆ దైవగ్రంథపు అనువాదమును కూడ చదువే వారు లేకుండిరి. అనువాదము కొరకు విశ్లేషణలే ఆధారము. కాని ఆ కాలంలో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఖ్యాతిని పవిత్ర ఖుర్ఆన్‌కు అందించిరి. అనువాదమును కూడ పఠించాలని వారు పదే పదే సూచించిరి. వారి కన్నా ముందు పవిత్ర ఖుర్ఆన్‌ను కేవలం న్యాయస్థానాలలో ప్రమాణం చేయుటకే ఉపయోగించుచుండిరి. లేదా మరణించిన వారిపై పఠించేవారు. లేదా ఒక అందమైన తొడుగును తొడిగి పరిశుభ్రముగా అలమారిలో భధ్రపరిచేవారు.

కవులు అల్లాహ్ తాలాపై, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని పొగుడుతు ఎన్నో కవితలు వ్రాసారు, కాని పవిత్ర ఖుర్ఆన్‌ను పొగుడుతు ఒక్క కవిత్వం కూడ రాయలేకపోవడం ఆశ్చర్యమును కల్గించడం లేదా?. కేవలం హజ్రత్ మిర్జా గారే మెట్టమొదట పవిత్ర ఖుర్ఆన్‌ను గూర్చి ఒక పధ్యమును వ్రాసిరి.

జమాలో హుస్నె ఖుర్ఆc నూరే జాc నె ముసల్మాc హై,
ఖమర్ హై చాంద్ ఔరోcకా, హమారా చాంద్ ఖుర్ఆc హై.

ప్రజలు అల్లాహ్ తాలాను కొనియాడదలచినచో వారికి పద్యాలు లభించును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క కీర్తి ప్రతిష్టలను పాడదలచినచో వారికి పద్యాలు లభించును. కాని పవిత్ర ఖుర్ఆన్‌ను కొనియాడ దలచినచో వారికి మాత్రం పద్యాలు లభించవు. ఎంతో కఠినత్వం గల శత్రువైనను చివరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యాలును చదువేవారు. పైగా మిర్జా గారు చెడ్డవాడైనను, పద్యము మాత్రము చాలా ఉత్తమముగా వ్రాసెను అని అంటూ ఉండేవారు. మరల వారి పద్యాలను చదువే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్‌ను కృతికా నక్షత్రం నుండి తీసుక వచ్చారని ఈ విధముగా నిరూపితమైనది.

**దేవదూతలను గూర్చి తప్పుడు అభిప్రాయం**

దైవదూతలను గూర్చిన తప్పుడు అభిప్రాయాలను దూరంచేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన 5వ కార్యమును కూడ నెరవేర్చిరి.

1), మానవ అంతర్గత శక్తులను కొందరు దేవదూతలుగా భావించుకునేవారు. దేవునికి దేవదూతల అవసరం ఎందుకు వచ్చును. అని ప్రశ్నించుకునే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలు ఊహా రూపంలో ఉండరని, వారు ఈ ప్రపంచ వ్యవస్థలో ఒక ప్రయోజనం చేకూర్చు ఉనికి గల వారని తెల్పుచూ వారి అనుమానాలను కూడ దూరం చేసిరి.

2), దేవదూతలు కూడ మానవుల వలే నడుస్తూ, పరుగెడుతూ, తమ భాద్యతలను నెరవేర్చుదురని ప్రజలు భావించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలు కేవలం ప్రభావ శక్తితో పనులు చేయుదురు కాని ప్రాంతాలు మార్చుకుంటూ పనులు చేయరని నిరూపించినారు.

3), దేవదూతలు కూడ తప్పిదాలు చేస్తారనే ఆలోచనలు కూడ మానవులు ఆలోచించసాగిరి. ఆథమ్ సంఘటనను గూర్చి ఈ విధముగా చెప్పుకొనుచున్నారు. ఆథమ్‌ను పుట్టించవలసిన అవసరం ఏమిటని దేవదూతలు అల్లాహ్‌ను ప్రశ్నించినారు. అదే విధముగా కొందరు దేవదూతలు ప్రపంచములోకి వచ్చి వ్యభిచారి ప్రేమలో పడిపోయినారని, అందుకు వారిని అల్లాహ్ తాలా శిక్షించి, చాఏ బాబుల్ వద్ద నేటికి బందించి ఉన్నాడని కథలు చెప్పుకుంటున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవదూతలపై చేయబడిన ఆరోపణలన్నింటిని దూరం చేసి వారి పవిత్రతను కొనియాడారు.

| **ఇమామ్ వాఖ్యములు** | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

జూన్ 9, 2015 మంగళవారము:-

అమీర్ సాహెబ్ జర్మని ప్రసంగం:-

అనువాదం తరువాత గౌ॥ అమీర్ సాహెబ్ జర్మనీ గారు తమను తాము పరిచయం చేసుకున్న తరువాత ఆ నగరమును గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు: ఈ నగరం ఇస్రోలోహన్ జర్మనీలోనే ఒక ప్రత్యేక నగరం. ఇది రుహ్ర్ గెబిట్‌కు అంచున ఉన్నది. అంతేగా ప్రొటెస్టంట్ చర్చికి పశ్చిమ దిశలో ఉన్నది. ఈ నగరములో ముందు నుండే ముసల్మానుల మూడు మస్జిద్‌లు ఉన్నాయి. నేడు మనం నాలుగవ మస్జిద్‌కు శంకుస్థాపన చేస్తున్నాము.

ఈ నగరంలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ 1992లో ప్రారంభించ బడింది. ఒక ప్రాంగణంను అద్దెకు తీసుకొని జమాఅత్ కార్యక్రమాలను నిర్వహించేవారము, జమాఅత్ సభ్యుల పెరుగడం వలన ఇప్పుడు ఈ ప్రాంగణం చిన్నదైపోయినది.

మస్జిద్ కోసం ఈ ప్రాంతాన్ని 2009లోనే పరిశీలించాము, 2010లో కొనుగోలు చేయడం జరిగింది. ఈ ప్రాంతం 1615 మర్బా మీటర్ల వైశాల్యం గలదు. కావున దీనిని 96715 యూరోలలో కొనుగోలు చేశాము. ఈ మస్జిద్‌లో పురుషులకు మరియు స్త్రీలకు విడి విడిగా ప్రార్థన ప్రాంగణాలతో పాటు 12 మీటర్ల ఎత్తు వరకు ఒక మినార్‌ను అదే విధముగా 6 మీటర్ల వ్యాసంలో గోపురాన్ని నిర్మించడం జరుగుతుంది. అంతేగాకా 13 వాహనాలకు అనుకూలముగా పార్కింగ్‌ను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

జర్మని ముస్లిమేతర ప్రముఖుల ప్రసంగాలు:

అమీర్ సాహెబ్ జర్మనీ ప్రసంగం తరువాత కౌంటీకి చెందిన కమీష్నర్ మిష్టర్ థామస్ గేమ్కే గారు ప్రసంగించారు.

ప్రసంగంలో వారు ఇలా అన్నారు: గౌరనీయులైన ఖలీఫతుల్ మసీహ్! మీతో మాట్లాడు అవకాశం లభించినందుకు నేను చాలా అదృష్టముగా భావిస్తున్నాను. నేను ఈ జిల్లా ప్రజల తరుపు నుండి ఖలీఫతుల్ మసీహ్‌కు స్వాగతం పలుకుచున్నాను.

ఇస్రోలెహన్ నగరం చాలా అందమైన నగరం. ఈ నగరంలో అనేక రకాల కంపెనీలు గలవు, నేడు అన్నింటి కన్న ఎక్కువ సంతోషాన్ని కల్గించు విషయమేమనగా ఈ ప్రాంతంలో నూతనంగా మొదటి సారి మస్జిద్ నిర్మాణంను ప్రారంభిస్తున్నారు. మరల వారు ఇలా తెలిపారు: వివిధ సాంస్కృతి, సాంప్రదాయాల ప్రజలు ఒకచోట ఉన్నప్పుడు తప్పకుండా వారు పరస్పరం ప్రేమానురాగాలతో, గౌరవ మర్యాదలతో జీవనంను కొనసాగించాలి. అందరు సమానులే, తమ అభిప్రాయాలను వ్యక్త పర్చు అధికారం, స్వతంత్రము అందరికి ఉన్నది. ఇక్కడ మస్జిద్ నిర్మాణం పూర్తి గావించబడినచో ఈ ప్రాంతమే మన అందరిని ఏకం చేసి సంభాషించు కొనుటకు అవకాశంను కల్పించును. అంతేగాకా పరస్పరం ఒకరు మరొకరిని తెలుసుకునే, అర్థం చేసుకునే అవకాశం కూడ లభిస్తుంది.

మరల వారు ఇలా తెలిపారు: ఈ ప్రాంతంలో ముసల్మానులు శాంతియుతముగా జీవనాన్ని కొనసాగించాలను కోవడం నిజంగా నాకు ఆనందాన్ని కల్గిస్తోంది. ఒకవేళ మనం అందరం జమాఅత్ నినాదమైన " అందరిని ప్రేమించు - ఎవ్వరిని ద్వేషించకు" కు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచం మొత్తం మీద శాంతి నెలకొనును. చివరిలో వారు నేటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు మరల అందరికి కృతజ్ఞతలు తెలిపారు:

వారి తరువాత రాష్ట్ర అసెంబ్లి సభ్యులు గౌ॥ మైకెల్ స్కెఫ్లర్ గారు తమ ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు:

గౌ॥ ఖలీఫతుల్ మసీహ్! మీరు నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ముందుగా నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. నేను చాలా సంతోషంతో ఇక్కడి వచ్చాను. నేను ఇక్కడికి ఎందుకు సంతోషంగా వచ్చాను అనగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఈ నగరంలో శాంతి స్థాపన మరియు అభివృద్ధికి కృషి చేయుచున్నది. ఇదియే గాకా అహ్మదియ్య జమాఅత్ కొన్ని రోజుల క్రితమే ఇక్కడ చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టినది.

మరల వారు ఇలా తెలిపారు: మీరు శాంతి సందేశాన్ని వ్యాపింప జేస్తున్నారు. ఈ శాంతియుత సందేశాన్ని ఈ నగరంలో వ్యాపింప జేయువారిని, శాంతి యుతముగా ఇక్కడ నివసించువారికి మేము ఎల్లప్పుడు స్వాగతం పలుకుతూనే ఉంటాము.

మరల వారు ఇలా తెలిపారు: కలసి మెలసి ఉండడానికి మత సామరస్యం, గౌరవం, ఇంటిగ్రేషన్ చాలా ముఖ్యం, ఈ ప్రత్యేకతలన్ని అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌లో మనకు కనిపిస్తున్నాయి.


మరల వారు ఇలా తెలిపారు: ఇక్కడి ప్రజలందరి తరుపున నేను అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు స్వాగతం పలుకుచున్నాను. మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమము కోసం ఎదురుచూస్తుంటాను. మస్జిద్‌ను నిర్మించడం అనగా మీరు ఇక్కడ శాంతియుతముగా జీవిస్తారు అనడానికి ఒక చిహ్నం. ఇలా ఉండడం వలనే ఐక్యమత్యం ఏర్పడుతుంది.

మరల వారు ఇలా తెలిపారు: జమాఅత్ ఇంటిగ్రేషన్‌లో చాలా ముందు ఉంటుంది. " అందరికి శాంతి- ఎవ్వరిని ద్వేషించకు" అనే వారి నినాదమే ఇందుకు ప్రధాన సాక్ష్యం. ఇదియే గాకుండా జమాఅత్ సభ్యులు జర్మనీ భాషలోనే జుమా ప్రసంగాన్ని ఇస్తుంటారు. జర్మనిలో 4.1 మిలియన్ సంఖ్యలో ముసల్మానులు ఉన్నారు. వారి కొరకు 210 మస్జిద్‌లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో 153 వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారు. అందరు సామరస్యముతో కలసి మెలసి ఉంటారు. ప్రజలు పరస్పరం విశాల దృక్పథంతో వ్యవహరించడం చాలా ముఖ్యం, యువకులకు ఏ విధముగా ధార్మికతను నేర్పించాలి, పరస్పరం శాంతి, సామరస్యంలతో ఏ విధముగా కలసి మెలసి ఉండాలో నచ్చజెప్పు విషయంలో మస్జిద్‌లు మరియు చర్చీలు కీలక పాత్రను పోషిస్తున్నాయి.

వీరి తరువాత హెమర్ నగర మేయర్ గౌ॥ మైకెల్ ఎస్కేన్ గారు ఈ విధముగా ప్రసంగించారు: అహ్మదియ్య జమాఅత్ అన్ని కార్యక్రమాలను బహిరంగముగానే చేపట్టుతుందని తెల్పుచూ మేయర్ ఆ విషయంపై ఆనందాన్ని వ్యక్త పరిచారు. నేటి ఈ కార్యక్రమమును కూడ వారు చాటుమాటుగా చేపట్టకుండా అందరితో కలసి మెలసి నిర్వహిస్తున్నారు. ఇక్కడికి నన్ను ఆహ్వానించినందుకు నేను అహ్మదియ్య జమాఅత్‌కు కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

మరల మేయర్ గారు ఈ విధముగా తెలిపారు: ఇక్కడి ఇరుగు పొరుగు వారికి ఇక్కడ మస్జిద్ నిర్మిస్తున్నారనే విషయం తెలియగానే వారు కూడ భయాందోళనలకు గురి అయ్యారు. ఇందు కోసం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఆయా కార్యక్రమాల వలన ప్రజలలో ఉన్నటు వంటి అనుమానాలను, ఆందోళనలను, వారి భయాలను దూరం చేసింది. వారి మదిలో ఉన్నటు వంటి ఇస్లాం యొక్క తప్పుడు రూపం సవరించబడింది. ఫలితముగా విద్వేషాలు ప్రేమానురాగాలుగా మారిపోయాయి. అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌ను నిర్మించి ప్రజలలో ఇస్లాం పట్ల ఉన్న భయాందోళనలను దూరం చేస్తుంది. మరల వారు చివరిలో అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 11 FEB 2021 Issue No. 06.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రసంగం:

వివిధ అతిథుల పరిచయ ప్రసంగాల తరువాత ఒంటి గంట 45 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ ప్రసంగాన్ని ఈ విధముగా ప్రారంభించారు:

తషావుద్, తవూజ్ తస్మియ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు: గౌరవనీయులైన అతిథులందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.

అల్లాహ్ తాలా కృపాను సారం నేడు ఈ ప్రాంతంలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు మస్జిద్ కొరకు శంకుస్థాపన కార్యక్రమమును చేపట్టు భాగ్యము లభిస్తున్నది. అమీర్ గారు తమ పరిచయ ప్రసంగంలో ఈ ప్రాంతంను చాలా సుందరీకరించబడిన ప్రాంతముగా పేర్కొన్నారు. నిశ్చయముగా వారు సత్యాన్నే పలికారు. ఎందుకనగా నేను రహదారుల ద్వారా వస్తున్నప్పుడు, ఒక హోటల్‌లో బస చేసినపుడు , దాని 5వ అంతస్తు నుండి ఈ సౌందర్యభరిత దృశ్యాలను చూశాను. నిజానికి ఇది చాలా సౌందర్యవంతమైన ప్రదేశం. ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు కూడ సౌందర్యవంతమైన జీవనాన్ని కొనసాగించినచో ఈ ప్రాంత సౌందర్యం మిక్కిలి రెట్టింపు అవుతుంది. మానవ సౌందర్యము కేవలం రూపురేఖల వలన సౌందర్యం కాదు. వారి గుణగణాల సౌందర్యమే అసలైన సౌందర్యము అనబడుతుంది. ఇక్కడి ప్రజలు ఎంతో గొప్ప ఉత్తమ గుణగణాలు కల్గిన వారనే విషయం ఇక్కడి ప్రజానికానికి తెలుసు. నిశ్చయముగా ప్రకృతి ఈ ప్రాంత సౌందర్యాన్ని పెంచినప్పుడు ఇక్కడి ప్రజలు తమ ఉత్తమ గుణగణాల ద్వారా ఆ సౌందర్యాన్ని రెట్టింపు చేశారు. అలా ప్రజలందరు సౌందర్యవంతులుగా మారిపోయారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా మరల ఇలా తెలిపారు:

కొన్ని సార్లు మానవుడే తన ప్రయత్నాల ద్వారా తమ సౌందర్యాన్ని రెట్టింపు చేసుకుంటాడు. కొన్ని కొన్ని భవనాలు కూడ ఆయా ప్రాంతాల సౌందర్యాన్ని పెంచుతుంటాయి. ఇక్కడ ఒక అందమైన మస్జిద్ నిర్మించబడు తుందనే ఆకాంక్షను అమీర్ గారు వ్యక్త పరిచారు. అందమైన మస్జిద్ విషయంలో తెలుసుకోవలసిన వాస్తవమేమనగా, భవన సౌందర్యము కేవలం బాహ్యా సౌందర్యమే అవుతుంది. అంతకు ఎన్నో రెట్లు అధికముగా అల్లాహ్ తాలా మనకు ప్రకృతి పరమైన సౌందర్యాన్ని అందించాడు. అందుకే మానవుడు తన ప్రయత్నంతో ఒక అందమైన భవనాన్ని నిర్మించడం అంత గొప్ప విశేషమైన పని కాదు. ఒక ప్రార్థన భవనపు సౌందర్యము ఆ భవనాన్ని ప్రార్థనలతో నిండునట్లు చేయు ప్రజల చేతిలో ఉన్నది. ఈ మస్జిద్‌ను నిర్మిస్తున్న అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు ఇన్షా అల్లాహ్ తమ ఉత్తమ గుణగణాల సౌందర్యముతో ఈ భవనాన్ని మెరిపింపజేయుదురని నేను ఆకాంక్షిస్తున్నాను. తద్వారా ఇక్కడి ప్రజలలో ఉన్నటు వంటి ఉత్తమ గుణగణాల సౌందర్యము మిక్కిలి రెట్టింపు అవుతుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ప్రార్థనల హక్కులను చెల్లించినప్పుడు ప్రార్థనా మందిరముల సౌందర్యము బహిర్గతమవుతుంది. మస్జిద్ దేవుని గృహము, దేవుని ఆరాధించడం కోసమే మస్జిద్‌లను నిర్మించడం జరుగుతుంది. కావున ప్రజలు ప్రార్థనల హక్కులను చెల్లించినప్పుడు, మనలను సృష్టించిన దైవానికి మనం కృతజ్ఞతలు తెల్పినప్పుడే నిజమైన సౌందర్యము బహిర్గతమవుతుంది. ఆ తరువాత మానవులు, దేవుని ప్రాణులు ఉన్నారు, కావున వారి హక్కులను కూడ చెల్లించువారు కావలెయును. కేవలం ప్రార్థనల హక్కులను చెల్లించినంత మాత్రమున మస్జిద్‌ల లక్ష్యము నెరవేరదు. ఉన్నతమైన మానవ విలువలను ఆచరించు స్థాయికి చేరనంత వరకు మస్జిద్‌ల ఉద్దేశం పూర్తికాదు. మన ధర్మంలో మానవ విలువలకు చాలా ప్రాధాన్యత నివ్వడం జరిగింది. అవి లేనిచో ధర్మమే అసంపూర్ణమగును.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా అన్నారు: ఇక్కడి ఈ సౌందర్యవంతమైన మస్జిద్‌ను చేరుకొను అహ్మదీయులు తమ సృష్టికర్తను ఆరాధిస్తూ అతని ప్రాణుల హక్కులను నెరవేర్చినచో, ప్రాణుల హక్కులను చెల్లిస్తూ ఈ మస్జిద్‌ను ఇంకా సౌందర్యముగా తీర్చిదిద్దినచో నాకు చాలా సంతోషం కల్గుతుంది. ఈ సౌందర్యత ఏర్పడిన రోజునే ఇతరుల హృదయాలలో ఉన్న అపోహాలు, అనుమానములు దూరమైపోతాయి. అదే విధముగా కొన్ని చోట్ల కొద్ది మేర వ్యతిరేకత కూడ ఎదురైనట్లుగా మన జాతీయ స్థాయి అమీర్ గారు తెల్పినారు, ఆ వ్యతిరేకత కూడ ఈ మస్జిద్ నిర్మాణంతో దానికి అదే అంతమైపోవును. అలాగే జరుగుననే నమ్మకం నాకు ఉన్నది. ఇన్షా అల్లాహ్.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: మొత్తానికి సహాయ సహకారములు అందించిన వారందరికి నేను కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వారిలో మేయర్‌గారు, కౌన్సిలర్ గారు, అదే విధముగా ఈ మస్జిద్ నిర్మాణానికి అనుమతులు ఇప్పించడంలో సహాయపడిన వారు కూడ ఉన్నారు. వారు చూపించిన ఈ ఆధారాభిమానాలు ఇక ముందు కూడ చూపించాలని, అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యుల మరియు ఈ ప్రాంతీయ ప్రజల పరస్పర అనుబంధాలు పటిష్టం కావాలని నేను దుఆ చేస్తున్నాను. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు కూడ ఈ నగర పౌరులే, కావున ఈ నగర పౌరులు నిర్వర్తిస్తున్న విధులను వారు కూడ నిర్వర్తించవలెను. ఇవి ప్రతి నగర పౌరులపై, ప్రతి దేశ పౌరులపై విధించబడుతాయి. నేను ముందుగా తెల్పినట్లుగా ఇన్షా అల్లాహ్ తాలా అహ్మదీయులు తమ ఉన్నత గుణగణాలతో జీవనం కొనసాగించెదరు. ఇన్షా అల్లాహ్ తాలా వీరు తమ గుణగణాలను తప్పకుండా ప్రదర్శిస్తారని నేను ఆశిస్తున్నాను. పరస్పర అనుబంధాలలో, ఒకవేళ ఎవరికైన ఎలాంటి భయాందోళనలు ఉన్న వాటిని ఇన్షా అల్లాహ్ దూరం చేయుటకు తప్పకుండా కృషి చేస్తుందని కూడ ఆశిస్తున్నాను. ఒకవేళ వ్యతిరేకతలు ఏమైన మిగిలి ఉన్నచో అవి కూడ ఇన్షా అల్లాహ్ అంతమైపోవును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: ఇక్కడ ప్రతి ఒక్కరికి తమ అభిప్రాయాన్ని వ్యక్త పర్చు స్వతంత్రము గలదని కమీష్నర్ గారు ఒక మంచి మాట చెప్పారు. ప్రతి నాగరికుడికి ఇందుకు అనుమతి గలదు. నిశ్చయముగా ఆ అనుమతి ఉండాలి. కాని భావవ్యక్తికరణ స్వేచ్ఛతో పాటు ఇతరుల మనోభావాలను దృష్టియందుంచుకోవాలని నేను పదే పదే గుర్తుచేస్తున్నాను. నేను ఈ విషయం పట్ల చాలా శ్రద్ధ చూపుతాను. ఒకవేళ నేను ఇతరుల మనోభావాలను పట్టించుకోకుండా కేవలం నా స్వేచ్ఛను మాత్రమే చూసుకున్నచో వాటి వలన కొన్ని సందర్భాలలో విద్వేషాలు పెరుగుతాయి. కావున ప్రేమాభిమానాలతో జీవించుటకు స్వేచ్ఛతో పాటు ఇతరుల మనోభావాలను గుర్చి ఆలోచించడం కూడ చాలా ముఖ్యం. ఇన్షా అల్లాహ్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు ఈ విషయంను ఎల్లప్పుడు పాటిస్తూనే ఉంటారు. గతంలో కూడ పాటించారు, ఇప్పుడు కూడ పాటిస్తున్నారు, ఇక ముందు కూడ పాటించెదరు.

(రాబోవు సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz